# మన్నెంలో...

సంపుటి 20 సంఖ్య 1

**జనవరి - మార్చి - 2016**



**ఆదివాసీలకు అటవీ హక్కులు !?**

ప్రైవేటు సర్క్యులేషన్ కొరకు

**ఎడిటోరియల్ టీం**

పి.యస్. అజయ్‌కుమార్
ఎల్. మల్లిక్
పి. రఘు
పి. త్రినాధరావు
టి. కాంతారావు

**అడ్వైజరీ కమిటీ**

కె. గంగారావు
ఇ. మహాలక్ష్మి
బి. సూర్యం
బి. చక్రధర్
ఎ. సూర్యనారాయణ
ఎ. కృష్ణారావు
పి. గున్నమ్మ

**చిత్రకారులు**

బి. హరి



**ప్రచురణకర్త**

'పరిచయ్'
ప్లాట్ నెం. 110, ఎండాడ
సెనోరా బీచ్ రిసార్ట్స్ దగ్గర
విశాఖపట్నం - 530 045
ఫోన్ : 0891-2526663
2735332
e-mail : mannemlo@laya.org.in
Web : www.laya.org.in

**ముద్రణ**

**రియల్‌టైమ్ కంప్యూటర్ సర్వీసెస్**
29-42-18,
ఎస్.బి.ఐ. కోలని
జడ్జికోర్టు ఎదురుగా
విశాఖపట్నం - 530 020
ఫోన్ : (0891) 2565270


## సంపాదకీయం

"హామీలు ఇవ్వడం సులువా - వాటిని అమలు చేయడం సులువా?" అని ప్రశ్నిస్తే జవాబు మొదటిదేనని సులువుగా చెప్పవచ్చు. మన దేశంలో "చట్టాలు చేయడం సులువా? వాటిని అమలు చేయడం సులువా" అని అడిగితే, జవాబు స్పష్టమే కదా!!. ఇతర దేశాలలో సంగతి మనకు తెలీదు గాని మన దగ్గర పేద వర్గాల కోసం ఒక పట్టాన చట్టాలు రావు. ఒక వేళ వచ్చినా అవి అమలు కావు. అందుకు గతంలో ఎన్నో ఉదాహరణలు వున్నాయి. ఇప్పుడు తాజా సంగతి "అటవీ హక్కుల చట్టం".

అడవుల విషయంలో ఆదివాసీలకు చారిత్రిక అన్యాయం జరిగిందని పార్లమెంటు చేసిన చట్ట పీఠికలో వ్రాసారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన 56 సంవత్సరాల తరువాత ఆ మాట అన్నారు. 2006లో చేసిన అటవీ హక్కుల చట్టం, 2007 జనవరి నుండి అమలులోకి వచ్చింది. 9 సంవత్సరాలు గడుస్తున్నా, చట్టంలో జరిగిందని ఒప్పుకొన్న చారిత్రిక అన్యాయాన్ని సరిచేయడానికి చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నం ఇంతవరకూ జరగలేదు. ప్రాజెక్టుల కోసం అడిగిందే తడవుగా అటవీ భూములను "బదిలీ" చేసే ప్రభుత్వాలకు అటవి భూములపై ఆదివాసీలకు హక్కులు కల్పించే ఆసక్తి మాత్రం లేదు.

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం, రెండు రాష్ట్రాలైన తరువాత, రెండు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు ఈ చట్టం అమలుపై ఎలాంటి ఆసక్తి చూపలేదు. ఆంధ్ర రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి ఆదివాసీలు సుమారు 6 వేల పోస్టుకార్డులు రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్రాసారు. వారు రెండు కోర్కెలు ముఖ్యమంత్రి ముందు పెట్టారు. అవి 1. అటవి హక్కుల చట్టం అమలుపై ముఖ్యమంత్రి సమీక్షించాలి. 2. ఒక సీనియరు ఐ.ఎ.ఎస్. (IAS) అధికారికి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (OSD)గా నియమించాలి. గత వారంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగినట్లు లేదు.

గత సంవత్సరంలో ప్రధానమంత్రి, దేశంలో ఈ చట్టం అమలుతీరుపై సమీక్ష జరిగినట్లుగా వార్తలు వచ్చాయి. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ వివిధ రాష్ట్రాలలోని ప్రభుత్వాలను వారి వారి గిరిజన సంక్షేమ శాఖలతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించి నెలవారీ ప్రగతి నివేదికలు ఇవ్వవలసిందిగా కోరింది. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాలు రెండూ "నిల్" రిపోర్టులు పంపినిస్తున్నట్లు వార్తలు వచ్చాయి.

ప్రధాన స్రవంతి మీడియా "ఫోకస్"లో ఆదివాసీల బ్రతుకు సమస్యలు లేకపోవడం బాధాకరం. అయితే, మనం నిరుత్సాహపడకూడదు. పట్టుదలతో, ప్రజాస్వామిక పద్ధతిలో మన ప్రయత్నాలను మరింతగా అధికం చేయాలి.

ఇందులో....


"అసైన్‌మెంట్" భూములను "పట్టా" భూములుగా మార్చవచ్చునా?.................. 1
న్యాయం కోసం ఆదివాసీల అరణ్య రోదన.................. 6
దున్నే వాడికే భూమి .................. 9
వాతావరణ మార్పులకు అనుగుణమైన మెట్ట వ్యవసాయంపై శిక్షణ.................. 14
అటవీ భూములు - ఉపాధి హామీ - ఆదివాసీలు .................. 16
ఆదివాసీల సమస్యలపై అధికారులకు వినతి.................. 21
అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2012 సవరణలు .................. 23
అటవీ హక్కుల చట్టం - 2006పై తరచుగా అడిగే ప్రశ్నలు .................. 26
వార్తలు - విశేషాలు .................. 32



'మన్నెంలో...' ప్రచురింపబడే వ్యాసాల్లోని అభిప్రాయాలు ఆయా రచయితలవి మాత్రమే. పత్రిక వాటితో ఏకీభవించిందని అనుకోరాదు.




## "అసైన్‌మెంట్" భూములను "పట్టా" భూములుగా మార్చవచ్చునా?

రెండవ రకం భూములకు ఇచ్చే పట్టాను ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలలో డి-పట్టా, డి-ఫారం పట్టా, అసైన్‌మెంట్ పట్టా, డి.కె.టి. పట్టా అని వివిధ రకాల పేర్లతో పిలుస్తుంటారు. అదే తెలంగాణాలో అయితే దీనిని "లావణి" పట్టా అంటారు. ఈ పట్టా కలిగిన వారికి సాగు/ అనుభవ హక్కు తప్పా జిరాయితీ పట్టా మాదిరిగా "దాన, విక్రయాది" సమస్త హక్కులు వుండవు. ఈ పట్టాకి కొన్ని షరతులు వర్తిస్తాయి.

తమను ఎన్నికలలో గెలిపిస్తే ఒక్కో దళిత కుటుంబానికి 3 ఎకరాల భూమిని ఇప్పిస్తామని చెప్పింది తెలంగాణ రాష్ట్ర సమితి(టి.ఆర్.ఎస్) పార్టీ. తమను గెలిపిస్తే డి-ఫారం పట్టా భూములను సెటిల్‌మెంట్ పట్టా భూములుగా మారుస్తామని ప్రచారం చేసింది తెలుగుదేశం పార్టీ. ఇప్పుడు రెండు పార్టీలూ అధికారంలో వున్నాయి. ఆగష్టు 15 నాటికి ఎంతో కొంత భూమిని ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణలో తన ప్రయత్నాలను ముమ్మరం చేసి, భూమి కొనుగోళ్ళకు ఒక జి.ఒ.ను. కూడా ఇచ్చింది. ఇక్కడ ఆంధ్రదేశంలో అన్యాక్రాంతమైన డి-ఫారం పట్టా భూముల వివరాలకోసం ఇందిరా క్రాంతి పథకం (ఐ.కె.పి.) సిబ్బంది ద్వారా ఆఘ మేఘాలపై సర్వే చేయిస్తుంది తెలుగుదేశం ప్రభుత్వం. ఈ నేపథ్యంలో "అసైన్‌మెంట్" (అతుకుబడి) లేదా "డి-ఫారం" పట్టా భూములను "పట్టా" భూములుగా మార్చితే వచ్చే లాభనష్టాలపై చర్చ జరుగుతోంది.

చర్చలోకి వెళ్ళేముందు, అసలు ఈ 'పట్టాలు' వాటిలోని తేడాల గందరగోళం ఏమిటో తెలియనివారి కోసం రేఖా మాత్రంగానైనా ఆ సమాచారాన్ని ఇవ్వడం మన బాధ్యత కనుక ముందు ఈ పట్టాల గొడవ ఏమిటో చూద్దాం. అసలు "భూమి" అంటేనే అటు వైశాల్యం, ఇటు లోతు రెండూ ఎక్కువే, అందుచేత మరీ లోతుగా పోకుండా వివరించే ప్రయత్నం చేద్దాం.

హక్కుల కోణంలో, ప్రాథమికంగా భూములు రెండు రకాలు. ఒకటి ప్రైవేటు భూములు, రెండు ప్రభుత్వ భూములు. ఈ ప్రైవేటు భూములకు ఇచ్చే హక్కుల పట్టాను **సెటిల్‌మెంట్ పట్టా లేక జిరాయితీ పట్టా** వంటి పేర్లతో పిలుస్తుంటాయి. ఈ పట్టా కల్గిన వ్యక్తులకు ఆ భూమిపై **"దాన, విక్రయాది"** సమస్త హక్కులూ వుంటాయి.

ఇక రెండవ రకం భూములకు ఇచ్చే పట్టాను ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాలలో డి-పట్టా, డి-ఫారం పట్టా, అసైన్‌మెంట్ పట్టా, డి.కె.టి. పట్టా అని వివిధ రకాల పేర్లతో పిలుస్తుంటారు. అదే తెలంగాణాలో అయితే దీనిని "లావణి" పట్టా అంటారు. ఈ పట్టా కలిగిన వారికి **సాగు/ అనుభవ హక్కు** తప్పా జిరాయితీ పట్టా మాదిరిగా "దాన, విక్రయాది" సమస్త హక్కులు వుండవు. ఈ పట్టాకి కొన్ని షరతులు వర్తిస్తాయి. అవి :

**ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా?**

**అన్యాక్రాంతం చేయరాదు :**

డి-పట్టా భూమిని పట్టాదారు తను, తన చట్టబద్ధమైన వారసులు అనుభవించాలే తప్పా "అన్యాక్రాంతం" చేయకూడదు. "అన్యాక్రాంతం" అనే మాటకు ఈ క్రింది అర్ధం ఇచ్చారు. దానం, విక్రయం, తనాఖా, కౌలు, కానుక, మార్పిడి, మరేవిధమైన బదిలీ జరిగినా అది "అన్యాక్రాంతం" అవుతుంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పెట్టుబడి, భూమి అభివృద్ధికి జాతీయ బ్యాంకులు, ప్రభుత్వంచే గుర్తించబడిన సంస్థల నుండి ఋణం పొందేందుకు ఆ సంస్థలకు భూమిని తనఖా పెడితే అది "అన్యాక్రాంతం" క్రిందకు రాదు.

**షరతులతో కూడిన పట్టా :**

డి-పట్టా కొన్ని షరతులకు లోబడి ఇచ్చే పట్టా. ఇందులో భూమి యజమాన్య (టైటిల్) హక్కును ప్రభుత్వం తన వద్దనే వుంచుకొని కేవలం **"సాగు"** లేక **"అనుభవ"** హక్కును మాత్రమే పట్టాదారుడికి ఇస్తుంది. ప్రతి పట్టాలోను దీనికి సంబంధించిన షరతులు వుంటాయి. ఉ॥కు 17వ షరతు, ఈ భూమి తనకు అవసరం అని భావించినప్పుడు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని చెపుతుంది. జిరాయితీ పట్టాలో ఇలాంటి షరతులు వుండవు. అంటే జిరాయితీ పట్టాదారు తన భూమిని "అన్యాక్రాంతం" చేసుకోవచ్చు. సాగు చేయకుండా ఖాళీగా పెట్టుకోవచ్చు. అదే డి-పట్టాదారు అయితే, తాను భూమిని పొందిన 3 సం॥రాలలో సాగులోకి తేవాలి.


**డి-పట్టా కొన్ని షరతులకు లోబడి ఇచ్చే పట్టా. ఇందులో భూమి యజమాన్య (టైటిల్) హక్కును ప్రభుత్వం తన వద్దనే వుంచుకొని కేవలం "సాగు" లేక "అనుభవ" హక్కును మాత్రమే పట్టాదారుడికి ఇస్తుంది. ప్రతి పట్టాలోను దీనికి సంబంధించిన షరతులు వుంటాయి. ఉ॥కు 17వ షరతు, ఈ భూమి తనకు అవసరం అని భావించినప్పుడు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండానే ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని చెపుతుంది.**


**ఏ భూములకు డి-పట్టా ఇస్తారు?**

ప్రభుత్వ భూములలో "అసైన్‌మెంట్" చేయడానికి గుర్తించిన భూములకు డి-పట్టా ఇస్తారు. ఇవిగాక భూ సంస్కరణల చట్టం క్రింద భూస్వాముల నుండి స్వాధీనం చేసుకున్న సీలింగు మిగులు భూములు, భూదాన యజ్ఞం ద్వారా సేకరించిన భూదాన భూములకు కూడా డి పట్టా ఇవ్వవచ్చు. ఈ రెండూ కలిపితే (ఉమ్మడి) రాష్ట్రంలో పంచిన మొత్తం భూమి 60 లక్షల ఎకరాల వరకు వుంటుంది.

**దళితులు - భూములు :**

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల జనాభా కంటే వారి స్వాధీనంలో వున్న భూమి తక్కువగా వుండటంతోబాటు అది అంతకంతకు తగ్గుతుందని కోనేరు కమిటీ చెప్పింది. పేదలకు పంపిణీ చేసిన భూమిలో "గణనీయమైన భాగం" పేదల స్వాధీనంలో లేదని కమిటీ అభిప్రాయపడింది. అలా అన్యాక్రాంతమైన భూమి ఎంత తక్కువగా చూసుకున్నా 20 నుండి 30 శాతం వుంటుందని సామాజిక శాస్త్రవేత్తల అంచనా.


**రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల జనాభా కంటే వారి స్వాధీనంలో వున్న భూమి తక్కువగా వుండటంతోబాటు అది అంతకంతకు తగ్గుతుందని కోనేరు కమిటీ చెప్పింది. పేదలకు పంపిణీ చేసిన భూమిలో "గణనీయమైన భాగం" పేదల స్వాధీనంలో లేదని కమిటీ అభిప్రాయపడింది. అలా అన్యాక్రాంతమైన భూమి ఎంత తక్కువగా చూసుకున్నా 20 నుండి 30 శాతం వుంటుందని సామాజిక శాస్త్రవేత్తల అంచనా.**


ఈ నేపథ్యంలో "అసైన్‌మెంట్" పట్టా భూములను "జిరాయితీ పట్టా భూములుగా" మార్చడం పేదలకు ముఖ్యంగా దళితులకు మేలు చేస్తుందా? కీడు చేస్తుందా? వారి స్వాధీనంలో వున్న భూమిని పెంచుతుందా? తగ్గిస్తుందా? అన్న ప్రశ్నలు సహజంగానే మన ముందుకు వస్తాయి. ముందుగా అసైన్‌మెంటు పట్టా భూములను జిరాయితీ పట్టా భూములుగా మార్చడానికి వున్న సానుకూల వాదనలు ఏమిటో చూద్దాం.

**అన్యాక్రాంతం జరుగుతూనే వుంది.**



డి-ఫారం పట్టాలు "అమ్మకూడదు, కొనకూడదు" అని ఆంక్షలు వున్నప్పటికీ అవి జరుగుతూనే వున్నాయి. ఇటువంటి అమ్మకాలను రిజిస్ట్రేషన్ చేసి, పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఇచ్చేసిన సందర్భాలు ఎన్నో వున్నాయి.

అయితే చట్టబద్ధంగా అమ్ముకునే అవకాశంలేని కారణంగా పట్టాదార్లు మార్కెట్ రేటు పొందలేకపోతున్నారు. తద్వారా వారు నష్టపోతున్నారు.

డి-పట్టా భూములు కొన్నవారి నుండి వాటిని స్వాధీనం చేసుకొని, తిరిగి పట్టాదార్లకు వప్పగించాలనీ, కొన్నవారికి 6 నెలలు జైలుశిక్ష, 2 వేల రూపాయలు జరిమానా విధించాలని చట్టంలో వున్నప్పటికీ ఎక్కడా ఒక్క ఎకరా కూడా అలా స్వాధీనం చేసుకున్న సందర్భంగాని, జైలుకు పంపిన సన్నివేశంగాని లేదు.

**డి-పట్టా భూములు కొన్నవారి నుండి వాటిని స్వాధీనం చేసుకొని, తిరిగి పట్టాదార్లకు వప్పగించాలనీ, కొన్నవారికి 6 నెలలు జైలుశిక్ష, 2 వేల రూపాయలు జరిమానా విధించాలని చట్టంలో వున్నప్పటికీ ఎక్కడా ఒక్క ఎకరా కూడా అలా స్వాధీనం చేసుకున్న సందర్భంగాని, జైలుకు పంపిన సన్నివేశంగాని లేదు.**

పేదలు / దళితులకు కూడా ఆర్థిక అవసరాలు వుంటాయి. కొన్ని అవసరాలు వారి సామాజిక, ఆర్థిక ఎదుగుదలలో భాగంగా వుంటాయి. ఉ॥కు చదువు, వాటిని పూర్తిగా తీర్చగలిగే సంక్షేమ వ్యవస్థలు లేవు. ఒకవేళ వున్నా అవి సరిగ్గా అవసరం పడినప్పుడు స్పందించవు లేదా పనిచేయవు. అలాంటి సందర్భాలలో నమ్మకమైన ప్రైవేటు ఋణాలు తెచ్చుకోవడానికి, లేదా ఈ డిపట్టా భూమి కొంతభాగం / పూర్తిగా అమ్ముకోవడానికి ప్రస్తుత నిబంధనలు వారికి అడ్డుగా వున్నాయి.

ప్రభుత్వ భూముల పంపిణీ 1892లో ప్రారంభమయ్యి నేటికీ కొనసాగుతుంది. భూపంపిణీలో పట్టా పొందిన పట్టాదారు (అసైనీ) ఎన్ని సంవత్సరాలు సాగుచేసినా, దానిపై అతనికి పూర్తిస్థాయిలో పట్టా హక్కులు రావటం లేదు. జిరాయితీ పట్టా భూముల విషయంలో యాజమాన్య హక్కు మారేందుకు 12 సంవత్సరాల స్వాధీన అనుభవం సరిపోతుండగా డి-పట్టాదారునికి ఎన్ని సంవత్సరాలైనా యాజమాన్య హక్కులు (టైటిల్) రాకపోవడం అన్యాయం, వివక్షత అనే చెప్పాలి. డి-పట్టాదారు మెడపై ప్రభుత్వ కత్తి ఎన్నాళ్ళయినా ఇలా వేలాడుతూ వుండవలసిందేనా?

అన్నింటిని “లిబరైజేషన్” చేస్తూ, ఒక్క పేదలకు ఇచ్చిన పట్టాలను మాత్రమే బంధించి వుంచడంలో అర్థం లేదు. మార్కెట్ శక్తుల ప్రమేయాన్ని అడ్డుకోవడం వలన డి-పట్టాదారు మార్కెట్ ఇచ్చే లాభాలను పూర్తిగా పొందలేక నష్టపోతున్నాడు.

వ్యవసాయం గిట్టుబాటుకానప్పుడు, జిరాయితీ పట్టాదారులు తమ భూములను కౌలుకు ఇచ్చుకుంటున్నారు / అమ్ముకుంటున్నారు లేదా ఖాళీగా వుంచుకుంటున్నారు. అదే డి-పట్టాదారుకు ఇటువంటి వెసులుబాటు లేదు. ఇది వివక్షత. వ్యవసాయం చేయడానికి ఎలాంటి సహాయం చేయరు. భూమి నుండి బయటకు రావడానికి అనుమతించరు.

**వ్యవసాయం గిట్టుబాటుకానప్పుడు, జిరాయితీ పట్టాదారులు తమ భూములను కౌలుకు ఇచ్చుకుంటున్నారు / అమ్ముకుంటున్నారు లేదా ఖాళీగా వుంచుకుంటున్నారు. అదే డి-పట్టాదారుకు ఇటువంటి వెసులుబాటు లేదు. ఇది వివక్షత. వ్యవసాయం చేయడానికి ఎలాంటి సహాయం చేయరు. భూమి నుండి బయటకు రావడానికి అనుమతించరు.**

జిరాయితీ పట్టాదారు తన భూమిని ఎక్కువ లాభాలు తెచ్చే వ్యవసాయేతర పనులకు మార్పిడి చేసుకొని లబ్ది పొందగలడు. కాని డి-పట్టాదారుకు అటువంటి అవకాశం లేదు. ఉ॥కు ఇళ్ళప్లాట్లు వగైరా. ఇటువంటి పరిస్థితులలో డి-పట్టాలను జిరాయితీ పట్టాలుగా మార్చడమే మంచిది, అది పేదలకు మేలు చేస్తుంది అని వారంటున్నారు.

**నాణానికి రెండవ వైపు**

పేదలకు ఇచ్చిన డి-పట్టా భూములు చట్టానికి / నియమాలకు విరుద్ధంగా 20 నుండి 30 శాతం “అన్యాక్రాంతం” జరిగి వుంటాయన్నది అందరూ అంగీకరించిన మాట. అయితే ఆ మిగిలిన 80 నుండి 70 శాతం వరకు ఆ భూములు పేదల చేతిలో ఇంకా మిగిలి వున్నాయంటే అందుకు ఈ చట్టాలు / నియమాలే కారణం.



**ఊరంతా తిరుగుతాయి, నీళ్ళు చూసి భయపడతాయి? (చెప్పులు)**

డి-ఫారం పట్టా భూములను జిరాయితీ పట్టా భూములుగా మారిస్తే వాటిని మార్కెట్ రేటుకు అమ్ముకునే సౌలభ్యం ఏర్పడేమాట నిజం. చేతికి వచ్చిన "నగదును" డి-పట్టాదారు దేనిపై ఖర్చు చేస్తాడు? ఆ వచ్చిన "నగదు"ను ఆదాయం ఇచ్చే రంగాలపై పెట్టుబడి పెట్టగలిగే వ్యవస్థాపనా సామర్థ్యం అతనికి వుందా? అంటే ఈ డి-పట్టా భూమిని అమ్ముకున్న యజమాని / యజమానురాలి భవిష్యత్తు ఈ చిన్న మదుపరులకు మార్కెట్ మరియు ప్రభుత్వ విధానాల ద్వారా లభించే సహకారం, ఇతర ఎన్నో అంశాలపైన ఆధారపడి వుంటుంది.

భూ సేకరణలో భూములు కోల్పోయి నష్టపరిహారం పొందిన పేదలపై పలు అధ్యయనాలు జరిగాయి. వ్యవసాయంపై ఆధారపడి జీవించే వర్గాల నుండి భూమి తీసుకొని వారి చేతిలో "నగదు" (డబ్బు) పెట్టిన తరువాత వారందరూ మరింత పేదరికంలోకి కూరుకుపోయారని అవి నిర్ధారించాయి. అందుకే **"భూమికి భూమి"** అనే డిమాండు ముందుకు వచ్చింది. అసలు డి-పట్టా భూములను జిరాయితీ పట్టా భూములుగా మార్చమని చంద్రబాబు నాయుడ్ని ఎవరు అడిగారు? భూములకు సంబంధించి అడుగుతున్న అంశాలు చాలానే వున్నాయి. వాటిని గూర్చి మాత్రం నాయుడు గారు ఎప్పుడూ ఏమి చెప్పరు.

డి-పట్టా భూములను అమ్ముకునే అవకాశం కాదు, అసలు వ్యవసాయం చేయనివారు వ్యవసాయక భూములను కొనుగోలు చేయడాన్ని నిషేధించాలి. ఇలాంటి ఆంక్షలు లేనిది ఒక్క మన (ఉమ్మడి) ఆంధ్రప్రదేశ్‌లోనే, అందుకే ఇక్కడ మహారాష్ట్రకు చెందిన సచిన్ టెండూల్కర్ భూమిని కొనగలిగాడు. స్థిరమైన వ్యవసాయేతర ఆదాయాలు వున్న వారిచేతిలో వ్యవసాయ భూములు లేకుండా చేయడం ద్వారా గ్రామాలలో, వ్యవసాయంలో వున్న కుటుంబాలకు భూమి అందుబాటులోకి వస్తుంది. మరోరకంగా చెప్పాలంటే డి-ఫారం పట్టాలోని "అన్యాక్రాంత" నిషేధాన్ని నిజానికి జిరాయితీ పట్టా భూములకు కూడా వర్తింపచేయాలి. అంటే వ్యవసాయ భూమి వ్యవసాయం చేసే వారి వద్దనే వుండాలి. ఒక జిరాయితీ పట్టా వ్యవసాయదారు తన వ్యవసాయాన్ని వదిలేసి మరో జీవనోపాధికి వెళ్ళిపోదలిస్తే ఆ భూమిని వ్యవసాయం చేసే మరో కుటుంబానికి మాత్రమే అమ్మాలి. అలాంటి వారు అక్కడ లేకపోతే ప్రభుత్వమే ఆ భూమిని కొనుగోలు చేసి వ్యవసాయం చేసే వారికి దాన్ని ఇవ్వాలి. దీనివలన వ్యవసాయ భూమి "మార్కెట్ సరుకు" గాకుండా నియంత్రించబడుతుంది. అంతేకాదు. భూయజమాన్య పత్రాలను చేతబట్టుకొని భూమి నుండి అద్దె (రెంట్) వసూలు చేసుకునే "పరాన్న జీవుల"ను వ్యవసాయంలో లేకుండా చేయడం నేటి తక్షణ అవసరం.

డి-ఫారం పట్టాల అన్యాక్రాంతాన్ని అడ్డుకోవడానికీ, అన్యాక్రాంతం జరిగితే తిరిగి స్వాధీనం చేసుకొని అసలు పట్టాదారుకే వెనక్కి ఇవ్వడానికి ఉద్దేశించబడిన "ఆంధ్రప్రదేశ్ ఎసైన్‌మెంట్ భూముల బదలాయింపు నిషేధ చట్టం 9/77"ను గట్టిగా అమలుపర్చడానికి ప్రయత్నించిన ఐ.ఎ.ఎస్. అధికారులను శంకరగిరి మాన్యాలకు బదిలీలతో సత్కరించిన చరిత్ర కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు రెండింటికీ వుంది. నాయుడుగార్కి ఒకనాటి యువకాంగ్రెస్ మిత్రుడైన రెడ్డిగారు అధికారంలో వున్నప్పుడు చట్టానికి రెండు సవరణలు తెచ్చి నీరుగార్చారు. తనకు పట్టం కడితే ఆ సవరణలను రద్దుచేసి చట్టానికి పూర్వపు వైభవం తెస్తానని నాయుడుగారు ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసారు, కాని ఇప్పుడాయన మరోమాట చెపుతున్నారు.



రాజశేఖరరెడ్డి "దేవుడి" పాలనలో చట్ట విరుద్ధంగా డి-పట్టా భూములు కొన్నవారికే వాటిని వప్పగించే పనికి "రెగ్యులరైజేషన్" పేరుతో శ్రీకారం చుట్టారు. అయితే డబ్ల్యు పి. నెం 9760/2007 కేసులో దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ హైకోర్టు "స్టే" ఇవ్వడంతో ఆ "దైవ" కార్యం ఆగింది.

**భూ సేకరణలో భూములు కోల్పోయి నష్టపరిహారం పొందిన పేదలపై పలు అధ్యయనాలు జరిగాయి. వ్యవసాయంపై ఆధారపడి జీవించే వర్గాల నుండి భూమి తీసుకొని వారి చేతిలో "నగదు" (డబ్బు) పెట్టిన తరువాత వారందరూ మరింత పేదరికంలోకి కూరుకుపోయారని అవి నిర్ధారించాయి. అందుకే "భూమికి భూమి" అనే డిమాండు ముందుకు వచ్చింది.**

**డి-ఫారం పట్టాల అన్యాక్రాంతాన్ని అడ్డుకోవడానికీ, అన్యాక్రాంతం జరిగితే తిరిగి స్వాధీనం చేసుకొని అసలు పట్టాదారుకే వెనక్కి ఇవ్వడానికి ఉద్దేశించబడిన "ఆంధ్రప్రదేశ్ ఎసైన్‌మెంట్ భూముల బదలాయింపు నిషేధ చట్టం 9/77"ను గట్టిగా అమలుపర్చడానికి ప్రయత్నించిన ఐ.ఎ.ఎస్. అధికారులను శంకరగిరి మాన్యాలకు బదిలీలతో సత్కరించిన చరిత్ర కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు రెండింటికీ వుంది.**

తన చిరకాల మిత్రుడు, ప్రత్యర్థి కూడా అయిన రెడ్డిగారి దైవకార్యాన్ని నాయుడుగారు మరో రూపంలో పూర్తి చేయడానికి సంకల్పించుకున్నట్లున్నారు. అందుకే డి-పట్టా భూములను 9/77 చట్టం పరిధి నుండి తప్పించడానికి ఆ భూములను "జిరాయితీ" భూములుగా మార్చేస్తామని అంటున్నారు. ఇది పైకి చూసేందుకు తియ్యగా కనిపించే విషం పూసిన కత్తి.

**తన చిరకాల మిత్రుడు, ప్రత్యర్థి కూడా అయిన రెడ్డిగారి దైవకార్యాన్ని నాయుడుగారు మరో రూపంలో పూర్తి చేయడానికి సంకల్పించుకున్నట్లున్నారు. అందుకే డి-పట్టా భూములను 9/77 చట్టం పరిధి నుండి తప్పించడానికి ఆ భూములను "జిరాయితీ" భూములుగా మార్చేస్తామని అంటున్నారు. ఇది పైకి చూసేందుకు తియ్యగా కనిపించే విషం, పదునైన కత్తి.**

**ఈ మొత్తం చర్చను ఈక్రింది సూచనలతో ముగిద్దాం**

1. 9/77 చట్టానికి తెచ్చిన సవరణలను రద్దు చేయాలి. ఆ రద్దును వెనుక కాలానికి (రిట్రాస్పెక్టివ్) కూడా వర్తింపజేయాలి.
2. 9/77 చట్టాన్ని అమలుపర్చి, ఒక కాల ప్రణాళికలోగా అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని, పంపిణీ చేయాలి.
3. స్థిరమైన వ్యవసాయేతర ఆదాయాలు వున్నవారు వ్యవసాయ భూములు కొనకుండా నిషేధం విధించాలి.
4. వ్యవసాయ భూమి వుండి వ్యవసాయం చేయనివారు తమ భూమిని ప్రత్యక్షంగా వ్యవసాయం చేసేవారికి లేదా ప్రభుత్వానికి అమ్మాలి.
5. సర్వే సెటిల్‌మెంట్ నిర్వహించి, ప్రత్యక్షంగా వ్యవసాయం చేయని వారి నుండి ప్రభుత్వం ఆ భూములు తీసుకోవాలి.
6. డి-పట్టా భూముల అన్యాక్రాంత కాదు, అసలు వ్యవసాయ భూముల అన్యాక్రాంతాన్నే పూర్తిగా నిషేధించాలి.
7. ప్రభుత్వ భూములు మంజూరు కొరకు ప్రస్తుతం అనుసరిస్తున్న బోర్డు స్టేండినిగ్ ఆదేశాలు (బి.ఎస్.ఒ) - 15 మరియు 9/77 చట్టం రెండింటినీ కలిపి ఒక సమగ్ర చట్టాన్ని రూపొందించాలి.



**- పి.ఎస్. అజయ్ కుమార్,** MSW

## సోలార్ దీపాల పంపిణి కార్యక్రమం




6-12-15 తేదిన వై. రాయవరం (ఎగువ) మండలం బొడ్డగండి గ్రామ పంచాయితీ పరిధిలోని నాగలోవ, కళ్ళెపుగొంధి, డి. మామిడివాడ, పిడతరగొంధి, తులునూరు గ్రామంలో కరెంటు సౌకర్యం లేని ఆదివాసీ గ్రామాలకు ఎ.ఆర్.టి.డి. (ARTD) సంస్థ, విశాఖపట్నం వారి సౌజన్యంతో ఉచితంగా 172 కుటుంబాల వారికి సోలార్ దీపాలను పంపిణి చెయ్యటం జరిగింది. ఈ సోలార్ దీపాల పంపిణి కార్యక్రమం మంగంపాడు గ్రామంలో నిర్వహించబడింది.

ఈ పంపిణి కార్యక్రమం లయసంస్థ మరియు తూర్పుగోదావరి జిల్లా ఆదివాసి సంఘాల సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బొడ్డగండి గ్రామపంచాయితీ సర్పంచ్ మరిగెల, నరసమ్మ, గిరిజన చైతన్య సంఘం (CBO) నాయకులు శరంకోట, అబ్బాయిరెడ్డి, లయ కో-ఆర్డినేటర్ ఇ. గౌరిశంకర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యయులు లచ్చిరెడ్డి గారు, గ్రామస్థులు పాల్గొన్నారు. సర్పంచ్ నరసమ్మగారు మాట్లాడుతూ కరెంట్ సౌకర్యం లేని గ్రామాలలో ఆదివాసీ ప్రజలకు సోలార్ దీపాలు యిచ్చి వారికి వెలుగు ప్రసాదించిన సంస్థకు కృతజ్ఞతలు తెలియజేసినారు. శరంకోట అబ్బాయిరెడ్డి గారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలవారితో పాటు ప్రభుత్వం కూడా ముఖ్యంగా ఐ.టి.డి.ఎ. (ITDA) స్పందించి, కరెంటు సౌకర్యం లేని ఆదివాసి గ్రామాలలో ప్రభుత్వం తరుపున ఉచితంగా సోలార్ దీపాలు ఇవ్వాలని అధికారులను కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో సోలార్ దీపాలును తీసుకున్న కుటుంబాల మహిళలు తమ సంతోషాన్ని తెలియజేసారు.

**ఇ. గౌరి శంకర్**, లయ, పరిచయ్ విభాగం, అడ్డతీగల

**ఆవలి గట్టుకు ఈవలి గట్టు పచ్చన**



# న్యాయం కోసం ఆదివాసీల అరణ్య రోదన

పోలవరం ప్రాజెక్టు క్రింద అక్రమ భూసేకరణకు సంబంధించి పశ్చిమ గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతంలోని ఆదివాసీలు ఎంతగానో రోదిస్తున్నారు. ఆదివాసేతరులు తప్పుడు పట్టాలను చూపించి, ఆదివాసీల భూమి హక్కులను హరించడమే కాకుండా, ప్రాజెక్టు క్రింద నష్టపరిహారాన్ని (డబ్బును), ఇతర ప్రయోజనాలన్నిటిని వారే కాజేయడం ఇక్కడి ఆదివాసీల ప్రధాన సమస్య. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో, ప్రభుత్వ అధికారులు రాజ్యాంగ నియమాలను అతిక్రమిస్తున్నప్పుడు ఆ రాష్ట్ర గవర్నరు తన విచక్షణాధికారాలను ఉపయోగించి, ఆదివాసీల రక్షణకు అవసరమైన చర్యలను చేపట్టాలి.

గోదావరి జిల్లా షెడ్యూల్డ్ ప్రాంతాలలోని గిరిజనేతరులు తమ చట్ట విరుద్ధమైన (అక్రమ) పట్టాలను సొమ్ము చేసుకోడానికి పోలవరం ప్రాజెక్టు ఒక వరంగా మారింది. ఆదివాసీ ప్రాంతాల భూమి బదిలీ నియంత్రణ చట్టం (ఎల్.టి.ఆర్.) క్రింద ఆదివాసీలకు దక్కాల్సిన భూమి రక్షణ హక్కులను ఇక్కడి భూసేకరణ అధికారులు (ఎల్.ఎ.ఒ.లు) వీరికి దక్కనివ్వకుండా సైంధవుల్లా అడ్డుకుంటూ పూర్తిగా కాలరాస్తున్నారు.

షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమి వ్యవహారాలకు సంబంధించి, ఆదివాసేతరులకు వ్యతిరేకంగా జారీ చేయబడిన భూమి ఉత్తర్వులను, ఎల్.టి.ఆర్. చట్టం క్రింద గిరిజనేతరులకు వ్యతిరేకంగా వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్న కేసులను వేటినీ భూసేకరణ అధికారులు అస్సలు పట్టించుకోవడం లేదు. 2013 సంవత్సరంలో ఒక భూసేకరణ అధికారి దేవీపట్నం మండలం, కాంటూరు గ్రామంలో ఎల్.టి.ఆర్. చట్టం క్రింద (ఎల్.టి.ఆర్.పి. సంఖ్య 1/96) కోర్టు ఆదేశాల మేరకు భూమిపై తన హక్కులను పూర్తిగా కోల్పోయిన సాగుదారుడుకాని ఒక గిరిజనేతర భూస్వామికి 2.33 కోట్లు నష్ట పరిహారం చెల్లించడాన్ని ఇందుకు ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.

అలాగే 1996లో ఎల్.టి.ఆర్. కోర్టులు, ఆయా భూములపై ఆదివాసీలకే పూర్తి అనుభవ హక్కులు ఉన్నాయని పేర్కొంటూ, ఇదే విధమైన ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ స్థానిక భూసేకరణ అధికారులు ఏ మాత్రం లెక్కచేయకుండా గిరిజనేతరులకు పెద్ద మొత్తాలలో నష్టపరిహారాలను చెల్లిస్తున్నారు. రంపచోడవరంలోని ది డైరక్టర్ ఆఫ్ సర్వే అండ్ సెటిల్మెంట్ కోర్టులో పోలవరం ప్రాజెక్టు క్రింద వున్న చాలా భూములపై గిరిజనేతరుల హక్కులను వ్యతిరేకిస్తూ, ఆదివాసీలు

**గోదావరి జిల్లా షెడ్యూల్డ్ ప్రాంతాలలోని గిరిజనేతరులు తమ చట్ట విరుద్ధమైన (అక్రమ) పట్టాలను సొమ్ము చేసుకోడానికి పోలవరం ప్రాజెక్టు ఒక వరంగా మారింది. ఆదివాసీ ప్రాంతాల భూమి బదిలీ నియంత్రణ చట్టం (ఎల్.టి.ఆర్.) క్రింద ఆదివాసీలకు దక్కాల్సిన భూమి రక్షణ హక్కులను ఇక్కడి భూసేకరణ అధికారులు (ఎల్.ఎ.ఒ.లు) వీరికి దక్కనివ్వకుండా సైంధవుల్లా అడ్డుకుంటూ పూర్తిగా కాలరాస్తున్నారు.**

2010 నుండి ఇప్పటికి దాదాపుగా 40 కేసులు నమోదు (అప్పీల్) చేసినప్పటికీ భూసేకరణ అధికారులు ఇవేవీ పట్టించుకోవడం లేదు.

2005 సం.లో రంపచోడవరం రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఒ.) దేవీపట్నం మండలం, ఇందుకూరు గ్రామంలో సర్వే నెం. 175 & 177 క్రింద 10.92 ఎకరాల భూమిని సేకరించి, గిరిజనేతరులకు భారీ మొత్తంలో నష్ట పరిహారం చెల్లించారు. అయితే ఇందుకు సంబంధించి ఆ తరువాత 2009లో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఒక తీర్పును వెలువరిస్తూ, ఆ భూములపై గిరిజనేతరులకు ఎలాంటి న్యాయపరమైన హక్కులూ లేవని పేర్కొన్నారు.

జిల్లాలోని ఆదివాసీలు ఈ సమస్యలపై ఆందోళనలను చేపట్టి, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారిణి సి.హెచ్. నాగరాణి గారికి తమ విజ్ఞాపన సమర్పించగా, ఆమె ఎంతో నిజాయితీగా భూములపై ఆదివాసీల హక్కులు నిర్ధారణ కాకుండా, ఆదివాసేతరులు ఎవరికీ నష్ట పరిహారం చెల్లించవద్దని భూసేకరణ అధికారులకు 2013లో కచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం ద్వారా ఆదివాసీలకు న్యాయం చేయడం కోసం ప్రయత్నం చేసింది. అయితే కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం, పోలవరం ప్రాజెక్టు నిర్వహణాధికారిగా ఆమెకు గల అధికారాలను ప్రభుత్వం తొలగించి, వాటిని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుకు బదిలీ చేసిన విషయం అందరికి తెలుసు.

నిజానికి ఈ బదిలీ రాజ్యాంగ ఐదవ షెడ్యూల్ క్రింద జారీ చేయబడిన ప్రకటన (ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 193) స్ఫూర్తికి పూర్తి విరుద్ధం, ప్రభుత్వ అదనపు ఏజంట్లుగా ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక హోదాలో నియమింపబడి వుండగా, వారిని కాదని, ఇక్కడి పరిపాలన మరియు రక్షణ అంశాలను జిల్లా కలెక్టర్లకు అప్పగించడం ఎంతమాత్రం సరైంది కాదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రాజెక్టు క్రింద చేపడుతున్న అనేక న్యాయ విరుద్ధమైన భూసేకరణల విషయమై పశ్చిమ గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంత ఆదివాసీలు తమ గొంతు చించుకొని అరుస్తున్నప్పటికీ వారి రోదన అరణ్య రోదనగానే మిగులుతుంది.

గిరిజనేతరులు తప్పుడు రికార్డులను, నకిలీ పట్టాలను చూపించి, తమ హక్కులను హరించడమే కాకుండా, తమకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను సహితం వారే తన్నుకు పోతున్నారని ఇక్కడి ఆదివాసీలు ఎంతో ఆవేదన చెందుతున్నారు. చట్టవిరుద్ధమైన భూ ఆక్రమణలపై 2015లో బుట్టాయగూడెం మండల తాసీల్దారు ఇచ్చిన నివేదికలో కూడా ఇందుకు ఖచ్చితమైన ఆధారాలు ఉన్నాయి, బుట్టాయిగూడెం గ్రామంలో ఒక గిరిజనేతర వ్యక్తి నుండి అనేక రెవిన్యూ రికార్డులను మరియు భూమి పట్టాలను స్వాధీనం చేసుకొన్నట్లు ఈ నివేదిక చూపుతుంది.

బుట్టాయగూడెం మండలంలో గిరిజనేతరులు భూములపై పట్టాలు పొందడానికి మరియు ప్రాజెక్టు క్రింద న్యాయవిరుద్ధంగా లబ్ధిపొందడానికి ఇక్కడి భూమి రికార్డుల నిర్వహణలోని లోపాలే ప్రధాన కారణం. ఉదాహరణకు రెవిన్యూ సెటిల్మెంటు రిజిష్టరు (ఆర్.ఎస్.ఆర్.) ప్రకారం బుట్టాయగూడెం మండలంలో మొత్తం భూమి విస్తీర్ణం 57,557 ఎకరాలు కాగా, అధికారిక వెబ్‌సైట్‌లోని భూమి సమాచారం ప్రకారం ఈ సంఖ్య 69,555 ఎకరాలుగా ఉండడం నిజంగా ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది.



**2005 సం.లో రంపచోడవరం రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఒ.) దేవీపట్నం మండలం, ఇందుకూరు గ్రామంలో సర్వే నెం. 175 & 177 క్రింద 10.92 ఎకరాల భూమిని సేకరించి, గిరిజనేతరులకు భారీ మొత్తంలో నష్ట పరిహారం చెల్లించారు. అయితే ఇందుకు సంబంధించి ఆ తరువాత 2009లో ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఒక తీర్పును వెలువరిస్తూ, ఆ భూములపై గిరిజనేతరులకు ఎలాంటి న్యాయపరమైన హక్కులూ లేవని పేర్కొన్నారు.**

**ప్రభుత్వ అదనపు ఏజంట్లుగా ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారులు ప్రత్యేక హోదాలో నియమింపబడి వుండగా, వారిని కాదని, ఇక్కడి పరిపాలన మరియు రక్షణ అంశాలను జిల్లా కలెక్టర్లకు అప్పగించడం ఎంతమాత్రం సరైంది కాదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రాజెక్టు క్రింద చేపడుతున్న అనేక న్యాయ విరుద్ధమైన భూసేకరణల విషయమై పశ్చిమ గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంత ఆదివాసీలు తమ గొంతు చించుకొంటున్నారు.**

**ఆ ఇంటికి, ఈ ఇంటికి లాలా బుడిగి? (కుక్క పిల్ల)**

భూమి వ్యవహారాల్లో గతంలో బోగస్సు పట్టాదారు పాసు పుస్తకాలు, చివరకు కోర్టు ఉత్తర్వులను సహితం సృష్టించిన ఎంతోమంది రెవిన్యూ అధికారులు మరియు ప్రైవేటు వ్యక్తులపై సి.బి. - సి.ఐ.డి. కేసులు నమోదు చేసిన విషయాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించుకోవడం అవసరం. జంగారెడ్డిగూడెం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం రికార్డుల ప్రకారం, పోలవరం మండలంలో 292, బుట్టాయగూడెం మండలంలో 195 రిజిష్టర్డ్ భూమి బదిలీలు ఎల్.టి.ఆర్. 1 ఆఫ్ 70 చట్ట నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుల మధ్య జరిగాయి.

భూమి వ్యవహారాల్లో గతంలో బోగస్సు పట్టాదారు పాసు పుస్తకాలు, చివరకు కోర్టు ఉత్తర్వులను సహితం సృష్టించిన ఎంతోమంది రెవిన్యూ అధికారులు మరియు ప్రైవేటు వ్యక్తులపై సి.బి. - సి.ఐ.డి. కేసులు నమోదు చేసిన విషయాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించుకోవడం అవసరం.

అయితే, ఈ అక్రమ భూమి బదిలీలు, నకిలీ హక్కు పత్రాలు (పట్టాలు) వీటిని వేటినీ పట్టించుకోకుండా, గ్రుడ్డిగా గిరిజనేతరులకు నష్ట పరిహారం చెల్లించడాన్ని భూసేకరణ అధికారులు ఇప్పటికి కొనసాగిస్తూనే ఉన్నారు. నిజానికి గిరిజనేతరులు సమర్పిస్తున్న హక్కు పత్రాలు / పట్టాలు నిజమైనవా? లేక నకిలీవా? అని న్యాయ పరిశీలన చేయడానికి, ఇక్కడ ఒక ప్రత్యేక యంత్రాంగం కూడా ఏది లేదు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనేతరుల నుండి భూమి సేకరణ చేస్తున్నప్పుడు ఎల్.టి.ఆర్. క్రింద వారి క్లైమ్స్ సరైనవో, కావో పరిశీలించిన తరువాతే భూసేకరణ అధికారులు వారికి నష్టపరిహారం చెల్లించడమనేది రాష్ట్ర పునరావాస విధానం (ది స్టేట్ రిహేబిలిటేషన్ పాలసీ), ప్రభుత్వ ఉత్తర్వు 68 ప్రకారం వారి తప్పనిసరి విధి.

భూసేకరణ అధికారులు గిరిజనేతరులకు నష్టపరిహారం చెల్లించబడడానికి పశ్చిమగోదావరి జిల్లా, కె.ఆర్.పురంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (ఎస్.డి.సి.) వారి కార్యాలయం జారీచేసిన ఉత్తర్వులు ఒక సాకుగా ఉన్నాయి. వీటికి వ్యతిరేకంగా ఆదివాసులు క్షేత్ర స్థాయిలో ఆందోళనలు చేపట్టగా, ఆయా భూమి కేసుల్లో స్వాధీన హక్కులపై ప్రతిపక్షమైన ఆదివాసీలకు కనీస అవకాశం కూడా కల్పించకుండా, ఏకపక్షంగా అధికారులు అనుచిత పద్ధతిలో, న్యాయవిరుద్ధమైన తనిఖీలు చేపడుతున్నారు.

ముంపు మండలాల్లోని పోలవరం ప్రాజెక్టు అధికారులు, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 ప్రధాన లక్ష్యమైన వ్యక్తిగత, ఉమ్మడి (కమ్యూనిటీ) హక్కులను గుర్తించడానికి ఎంత మాత్రం సుముఖంగా లేరు. నిజానికి ఈ చట్టం ప్రకారం గ్రామసభ, సబ్-డివిజనల్ కమిటీ మరియు జిల్లా స్థాయి కమిటిలే నిజమైన చట్టబద్ధ న్యాయ నిర్ణాయక అంగాలు.

ముంపు మండలాల్లోని పోలవరం ప్రాజెక్టు అధికారులు, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, **2006** ప్రధాన లక్ష్యమైన వ్యక్తిగత, ఉమ్మడి (కమ్యూనిటీ) హక్కులను గుర్తించడానికి ఎంత మాత్రం సుముఖంగా లేరు. నిజానికి ఈ చట్టం ప్రకారం గ్రామసభ, సబ్-డివిజనల్ కమిటీ మరియు జిల్లా స్థాయి కమిటిలే నిజమైన చట్టబద్ధ న్యాయ నిర్ణాయక అంగాలు.

మొత్తం మీద, పోలవరం ప్రాజెక్టుకు చెందిన అధికారులు ప్రాజెక్టు ప్రతిపాదిత ముంపు ప్రాంతంలోని అటవీ భూములపై ఆదివాసీల హక్కులను నిర్ణయించకుండా, వారిని అక్కడి నుండి పూర్తిగా తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వ అధికారులు ఎక్కడైనా విఫలమైనట్లయితే, భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్డ్ క్రింద తనకు సంక్రమించిన విచక్షణాధికారాలను ఉపయోగించి, ఆ రాష్ట్ర గవర్నరు ఆదివాసీల రక్షణకు తగిన చర్యలను తప్పక చేపట్టాలి.



**డా॥ పల్లా త్రినాధరావు,** అడ్వకేట్

తెలుగు అనువాదం : **ఎల్. మల్లిక్**



# దున్నే వాడికే భూమి

గత సంచిక తరువాయి... (చివరి భాగం)

**అనుబంధం - 4 :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణ చట్టం 2014 అనుసరించి హైదరాబాద్ నగరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రాబోయే 10 సంవత్సరాల వరకు ఉమ్మడి రాజధానిగా వుంటుంది. ఇదే చట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణానికి సూచనలు, సలహాలు, అవకాశాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించగా ఆ కమిటీ ఆగస్టు 31న తన నివేదికను అందజేసింది. ఈ నివేదికపై ఎలాంటి చర్చ జరపకుండానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరు జిల్లాలో గుంటూరు-విజయవాడ నగరాలకు మధ్య రాజధాని నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. గుంటూరు జిల్లాకు చెందిన తూళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన 24 గ్రామాలలో 55,000 ఎకరాల (112 చదరపు కిలోమీటర్లు) కొత్త రాజధాని నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. దీంతోబాటు విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి పట్టణాభివృద్ధి ప్రాంతానికి (వి.జి.టి.ఎమ్., వి.డి.ఎ.) మరికొన్ని గ్రామాలను కలిపి మొత్తం 7,000 చదరపు కి॥మీకు పైగా ప్రాంతాన్ని నగర ప్రాంత విస్తీర్ణం (కేపిటల్ రీజన్ ఏరియా)గా ప్రకటించింది.

**గుంటూరు జిల్లాకు చెందిన తూళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాలకు చెందిన 24 గ్రామాలలో 55,000 ఎకరాల (112 చదరపు కిలోమీటర్లు) కొత్త రాజధాని నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. దీంతోబాటు విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి పట్టణాభివృద్ధి ప్రాంతానికి (వి.జి.టి.ఎమ్., వి.డి.ఎ.) మరికొన్ని గ్రామాలను కలిపి మొత్తం 7,000 చదరపు కి॥మీకు పైగా ప్రాంతాన్ని నగర ప్రాంత విస్తీర్ణం (కేపిటల్ రీజన్ ఏరియా)గా ప్రకటించింది.**

ఈ ప్రాంతం రాష్ట్రానికి మధ్యలో వుంది, పైగా రవాణా సదుపాయాలకు అనువుగా వుంటుంది గనుక రాజధానికి తగినదని గుర్తించినట్లు ప్రభుత్వం చెప్పుకుంది. అభివృద్ధి రేటు పెరుగుదలకు, ఉపాధి కల్పనకు కావలసిన ప్రణాళిక, సాంఘికాభివృద్ధిలను సాధించాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసామని రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. అయితే విమర్శకుల వాదన మరోవిధంగా వుంది. మౌళిక వసతుల నిర్మాణానికి ప్రైవేటు వ్యక్తులు వనరులను సమీకరించుకోవడానికి వీలుగా భారీగా భూములను సేకరించి వారికి వప్పగిస్తుందని, ఇది సంపద, భూములు కొందరిచేతిలోనే పోగుపడేందుకు దారి తీస్తుందని వారు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ ఈ ప్రాంతంలో రాజధాని నిర్మాణంపై ఇదివరకే తన నివేదికలో హెచ్చరించినప్పటికీ దాన్ని ఖాతరు చేయకుండా, బహుళ పంటలు పండే వ్యవసాయ భూములను రాజధాని నిర్మాణం పేరుతో వ్యవసాయేతర ప్రయోజనాలకు బదిలీ చేస్తున్నారు. అంతేగాక "వాస్తుశాస్త్రం"

**ఏమి ఎరుగని పిల్ల మామను మరిగిందట**

నమ్మకంతో ప్రస్తుత ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసిందనే ఆరోపణ కూడా వుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నిర్మాణానికిగాను భూముల సేకరణకు "స్వచ్ఛంద భూ సమర్పణ" అనే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ఇలాంటి పద్ధతి ద్వారా దేశంలో ఇంతవరకు ఎక్కడా ఇంత పెద్ద స్థాయిలో భూసేకరణ జరుగలేదు. ఈ పద్ధతిలో 40,000 ఎకరాల పట్టా భూములను, మరో 10,000 ఎకరాల ఇతర రకాలైన భూములను సేకరించి, రాజధాని మాస్టరు ప్రణాళిక ప్రకారం వీటిని వివిధ జోన్‌లుగా విభజించి, భూ కమతాలను పునర్వ్యవస్థీకరిస్తారు. ఇలా సేకరించిన భూమిలో 50% భూమిని రోడ్లు, పౌర సేవా కేంద్రాలు, పార్కులు, ఆట స్థలాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, బలహీన వర్గాలకు ఇళ్ళు వంటి అవసరాలకు కేటాయిస్తారు. ఇక మిగిలిన 50 శాతంలో సగం (అనగా 25 శాతం) భూమిని స్వచ్ఛంద భూ సేకరణలో తమ భూములను వప్పగించిన రైతులకు వప్పగించి మిగిలిన సగం (25 శాతం) భూమిని భూములు సేకరించడానికీ, వాటిని అభివృద్ధి చేయడానికైన ఖర్చుల క్రింద ప్రభుత్వం తీసుకుంటుంది. భూ సేకరణ చట్టం ద్వారా భూములు సేకరించడం కంటే స్వచ్ఛంద భూ సమర్పణ వలన భూ యజమానులు ఎక్కువ లబ్ధిపొందుతారని ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. అయితే ఈ మొత్తం ప్రక్రియలో తీవ్రంగా నష్టపోయేది ఆ భూములపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు, కౌలుదార్లు.

భూ సేకరణ చట్టం ద్వారా భూములు సేకరించడం కంటే స్వచ్ఛంద భూ సమర్పణ వలన భూ యజమానులు ఎక్కువ లబ్ధిపొందుతారని ప్రభుత్వం ప్రచారం చేస్తుంది. అయితే ఈ మొత్తం ప్రక్రియలో తీవ్రంగా నష్టపోయేది ఆ భూములపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలు, కౌలుదార్లు.

పత్రికలలో వచ్చిన కథనాల ప్రకారం, రాజధాని నిర్మాణ ప్రాంతంలోని 25 గ్రామాలకు చెందిన భూముల వివరాలు, జనాభా, వారి వృత్తులు, ఉపాధి వివరాలను రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. ఈ 25 గ్రామాలలో పద్దెనిమిది గ్రామాలు తూళ్లూరు, నాలుగు గ్రామాలు మంగళగిరి, మూడు గ్రామాలు తాడేపల్లి మండలాలకు చెందినవి. 25 గ్రామాలలో వున్న మొత్తం భూమి 56, 898.23 ఎకరాలు కాగా, రైతులు 22,404 మంది. వీరిలో షెడ్యూల్డ్ తెగల కులాల రైతులు 2536. షెడ్యూల్డ్ తెగల, రైతులు 174. ప్రభుత్వం సేకరించిన గణాంకాల ప్రకారం 5 ఎకరాలకు పైబడిన కమతాలు 1,123 (5.01%), నాలుగు నుండి ఐదు ఎకరాల మధ్య భూ కమతాలు 882 (3.93%), మూడు నుండి నాలుగు ఎకరాల మధ్య కమతాలు 5918 (26.4%), 0.5 నుండి 1 ఎకరా మధ్య గల కమతాలు 5,534 (24.70%), అర్ధ ఎకరా కంటే తక్కువ వున్న భూ కమతాలు 4,444 (19.84% వారున్నారు. 'స్వచ్ఛంద భూ సమర్పణ'లో ప్రధానంగా నష్టపోయేది చిన్న సన్నకారు రైతులే. ఈ 25 గ్రామాల మొత్తం జనాభా 1,52,361 కాగా, కుటుంబాలు 41,677. మొత్తం జనాభాలో షెడ్యూల్డ్ కులాలు 42,076 షెడ్యూల్డ్ తెగలు 7,370 పోగా 1,02,915 మంది మిగిలినవారు. 6,426 మంది అనగా సుమారు 1500 కుటుంబాలకు అసలు ఇళ్లు లేవు. ఇక చేసే పనులను బట్టి చూస్తే 1219 మంది సాగురదార్లు 39,509 మంది వ్యవసాయ కార్మికులు, 1697 గృహ పనివారు. 16654 మంది కార్మికులు.

25 గ్రామాల భూమిలో ప్రైవేటు పట్టా భూమి 40,094.23 ఎకరాలు దేవాలయ భూమి 751.64, వక్ఫ (Wakf) బోర్డు భూమి 24.85 ఎకరాలుగా నమోదై వుంది. వీటితోబాటు 1654.31 ఎకరాలలో చెరువులు, 2,140.20 ఎకరాలలో కొండలు వున్నాయి. అంతేగాక 2,270.88 ఎకరాలు అసైన్‌మెంట్ భూములు, 10,583.63 ఎకరాలు, డొంక, దారులు, కాల్వలు, గెడ్డలు వంటి భూములు 663.02 ఎకరాలు గ్రామకంఠం (ఆవాస స్థలాలు మరియు ఉమ్మడి అవసరాలకు వాడే స్థలాలు కలిపి) గా వుంది.

25 గ్రామాల భూమిలో ప్రైవేటు పట్టా భూమి 40,094.23 ఎకరాలు, దేవాలయ భూమి 751.64, వక్ఫ (Wakf) బోర్డు భూమి 24.85 ఎకరాలుగా నమోదై వుంది. వీటితోబాటు 1654.31 ఎకరాలలో చెరువులు, 2,140.20 ఎకరాలలో కొండలు వున్నాయి. అంతేగాక 2,270.88 ఎకరాలు అసైన్‌మెంట్ భూములు, 10,583.63 ఎకరాలు డొంక, దారులు, కాల్వలు, గెడ్డలు వంటి భూములుగా 663.02 ఎకరాలు గ్రామకంఠం (ఆవాస స్థలాలు మరియు ఉమ్మడి అవసరాలకు వాడే స్థలాలు కలిపి) గా వుంది.



సాగు భూమిలో 38,692 ఎకరాలు మెట్టు (కుష్కి), 775 ఎకరాలు పల్లం (తరి) భూమిగా వుంది. సాగవుతున్న పంటల కోణంలో చూస్తే వరి 12,821

ఎకరాలు, పత్తి 11675 ఎకరాలు, చెరకు 502.90, పసుపు 332. రెండు పంటలు పండే భూమి 3,671 ఎకరాలు, బహుళ పంటల భూమి 3,494 ఎకరాలు, పండ్ల తోటలు 1836 ఎకరాలలో సాగుతున్నాయి. గణాంకాల ప్రకారమైతే మెట్టుభూమి 90%లకు పైగా వుండగా, పల్లం (తరి) కేవలం 775 ఎకరాలు మాత్రమే, కానీ పంటల సాగు విస్తీర్ణం చూసినప్పుడు ఈ అంకెలు తప్పని మనకు అర్థమౌతుంది. కృష్ణా నదికి అనుకొనివున్న 6 గ్రామాలలో 10 అడుగుల లోతులో భూ గర్భజలాలు అందుబాటులో వున్నాయి. సాలుకు 3కు పైగా పంటలు పండటంతోబాటు, 120 రకాల పంటలను ఈ ప్రాంతంలో పండిస్తున్నారు.

గణాంకాల ప్రకారమైతే మెట్టుభూమి 90%లకు పైగా వుండగా, పల్లం (తరి) కేవలం 775 ఎకరాలు మాత్రమే, కానీ పంటల సాగు విస్తీర్ణం చూసినప్పుడు ఈ అంకెలు తప్పని మనకు అర్థమౌతుంది. కృష్ణా నదికి అనుకొనివున్న 6 గ్రామాలలో 10 అడుగుల లోతులో భూ గర్భజలాలు అందుబాటులో వున్నాయి. సాలుకు 3కు పైగా పంటలు పండటంతోబాటు, 120 రకాల పంటలను ఈ ప్రాంతంలో పండిస్తున్నారు.

ఒక ఎకరా వ్యవసాయ భూమిని తమకు అప్పగిస్తే 1200 నుండి 1300 చదరపు గజాల అభివృద్ధి చేసిన (పట్టణ) భూమిని తిరిగి ఇస్తామని, రాబోయే రెండు సంవత్సరాలలో దాని ఖరీదు 5 కోట్లు అవుతుందని ప్రభుత్వం చెపుతుంది. దీని అర్థం ఏమిటంటే భూములు వప్పగించిన వారికి నష్టపరిహారంగా ప్రభుత్వం ఇప్పుడు ఏమి ఇవ్వబోవటం లేదు. ప్రభుత్వం వస్తుందని చెపుతున్న (5 కోట్లు) విలువ అతిగా అంచనా వేసిన ఒక ఊహ మాత్రమే. అంత డబ్బు పెట్టి భూమిని కొనే కొనుగోలుదారు లభించినప్పుడే ఆ నగదు చేతికి వస్తుంది. వ్యవసాయ కార్మికులు, ఇతర కార్మికులకు ఎలాంటి నష్టపరిహారం లేదా ప్రత్యామ్నాయ జీవనోపాధి ఏర్పాట్లేమి కల్పించడం లేదు. భూములు వప్పగించిన రైతులకు ఎకరాకు 30 నుండి 50 వేల రూపాయలు చొప్పున, భూమి లేని వ్యవసాయ కార్మికులకు కుటుంబానికి ఒక నెలకు రూ॥ 2500/-లు 10 సంవత్సరాల పాటు ఇస్తామని ప్రభుత్వం అంటుంది. ఏ విధమైన నష్టపరిహారం, స్థిరమైన జీవనోపాధి కల్పించకుండా, భూమి లేనివారికి సామర్థ్యాలు, నైపుణ్యాలను పెంచే శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి హామీ పథకం (ఎమ్.జి. -ఎన్.ఆర్.ఇ.జి.యస్) ద్వారా 265 రోజులు పని ఇస్తామని ప్రభుత్వం అంటుంది. అయితే ప్రస్తుతం ఈ ప్రాంతంలో కార్మికులకు 300 రోజులపాటు ఉపాధి లభిస్తుంది. స్త్రీలకు 150 రూ॥లు పురుషులకు 300 రూ॥లకు తగ్గకుండా వేతనం లభిస్తుంది. అనగా ఒక కుటుంబంలో ఇద్దరు పనిచేసేవారుంటే వారికి ఒక నెలలో 6 నుండి 9 వందల పని దినాలు లభిస్తున్నాయి. ఇక ఉపాధి హామీ పథకంలో 170 రూ॥లు వేతనంతో 365 రోజులు ప్రభుత్వం పని కల్పించినా, ప్రస్తుతం వారికి లభిస్తున్న వేతనం, పనిదినాల కంటే సగానికి సగం తక్కువ. రాజధాని నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఈ క్రింది విధంగా చెప్పుకోవచ్చు.

- సారవంతమైన, బహుళ పంటల వ్యవసాయ భూమిని ప్రభుత్వం వ్యవసాయేతర ప్రయోజనాలకు మళ్ళించడం.
- సన్న, చిన్నకారు రైతులను పెద్ద ఎత్తున భూముల నుండి తొలగించి చవకైన, నైపుణ్యం లేని కార్మికుల సైన్యాన్ని సృష్టించడం.
- ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కౌలుదార్లను భూముల నుండి తొలగించి, వ్యవసాయం చేయని భూ యజమానులు తమ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకోవడానికి వీలు కల్పించడం. వ్యవసాయం చేయని భూ యజమానులు తమ జీవనోపాధి కోసం వాటిపై ఆధారపడి లేరు. ఈ భూములను ఎక్కువ విలువగల పట్టణ / నగర భూములుగా మార్చి వారికే వప్పగిస్తారు. దీనికి రెండవ వైపున ఆ భూములపై జీవనోపాధి కోసం ఆధారపడిన కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులు తమ జీవనోపాధిని కోల్పోతున్నారు. వారికి ఎలాంటి నష్టపరిహారం, తగిన ప్రత్యామ్నాయ జీవనోపాధి ఏర్పాట్లు లేవు.



రాజధాని నిర్మాణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఈ క్రింది విధంగా చెప్పుకోవచ్చు. సారవంతమైన, బహుళ పంటల వ్యవసాయ భూమిని ప్రభుత్వం వ్యవసాయేతర ప్రయోజనాలకు మళ్ళించడం. సన్న, చిన్నకారు రైతులను పెద్ద ఎత్తున భూముల నుండి తొలగించి చవకైన, నైపుణ్యం లేని కార్మికుల సైన్యాన్ని సృష్టించడం.

✧ స్థూలంగా చెప్పాలంటే ధనికులను మరింత ధనికులను చేయడం, పేదలను, భూమిలేని వారిని మరింత పేదలను చేయడమే.

ఈ పరిస్థితికి కారణం ఏమిటి? అంటే దశాబ్దాలుగా సాగు చేస్తున్నవారు భూమిలేని వారిగా వుండిపోయారు. సాగు చేయనివారు ఆ గ్రామాలలో నివశించకపోయినా భూమి యజమానులుగా కొనసాగుతున్నారు. భూ కమతాల గరిష్ట పరిమితి చట్టం, కౌలుదారి రక్షణ చట్టం వంటి చట్టాలు అమలుచేయకపోవడమే గాక, వ్యవసాయం చేయనివారి చేతిలో భూమి వుండకుండా చూసే ఎలాంటి పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవడమే ఇందుకు కారణం. భూమి విలువ, భూమి కావాలనే డిమాండ్ పెరుగుతున్న ప్రస్తుత నేపథ్యంలో ఇటువంటి చట్టం యొక్క అవసరం ఎంతైనా వుంది. దీనిని గుర్తించకపోతే, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంతంలో జరిగినట్టే ఇతర ప్రాంతాలలో కూడా వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు, కౌలుదార్ల చేతిలో ఇక భూమి వుండదు.

భూ కమతాల గరిష్ట పరిమితి చట్టం, కౌలుదారి రక్షణ చట్టం వంటి చట్టాలు అమలుచేయకపోవడమే గాక, వ్యవసాయం చేయనివారి చేతిలో భూమి వుండకుండా చూసే ఎలాంటి పర్యవేక్షణ వ్యవస్థ లేకపోవడమే ఇందుకు కారణం. భూమి విలువ, భూమి కావాలనే డిమాండ్ పెరుగుతున్న ప్రస్తుత నేపథ్యంలో ఇటువంటి చట్టం యొక్క అవసరం ఎంతైనా వుంది.

**అనుబంధం – 5 :**

**కొత్త భూసేకరణ చట్టం (ఆర్.ఎఫ్.సి.టి.ఎల్.ఎ.ఆర్.ఆర్.యాక్ట్ 2013) రాష్ట్ర నియమాలు):**

భారత ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ఆగష్టు 2014లో కొత్త భూసేకరణ చట్టానికి నియమాలు ప్రకటించగానే నవంబరు, డిసెంబరు నెలల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు రాష్ట్ర నియమాలను ప్రకటించాయి. కేంద్ర నియమాలు ప్రధానంగా సాంఘిక ప్రభావ నివేదిక – (ఎస్.ఐ.ఎ.) ని ఎలా రూపొందించాలి, అంగీకారాన్ని ఎలా పొందాలో వివరిస్తే, రెండు రాష్ట్రాలు చట్టంలో తమకు వప్పగించిన అంశాలపై తమ నియమాలను ప్రకటించాయి. సాంఘిక ప్రభావ నివేదిక, అనుమతి తీసుకురావడానికి సంబంధించి కేంద్ర నియమాలకు అనుగుణంగానే రాష్ట్ర నియమాలు వున్నప్పటికీ కొన్ని ముఖ్యమైన అంశాలలో మార్పులు చోటు చేసుకున్నాయి. భూమి కోరే వారికి సాధ్యమైనంత ఎక్కువ లబ్ధి కలిగేలా, మినహాయింపులు వుండేలా, మరోవైపు భూమిని కోల్పోయి బాధితులయ్యే వారి హక్కులు, ప్రయోజనాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా వీటిని రూపొందించారు. రెండు రాష్ట్రాలలోను ప్రకటించిన నియమాలు, కొద్దిపాటి తేడాలు మినహాయిస్తే ఒకేలా వున్నాయి.

**తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నియమాలలోని ముఖ్యమైన అంశాలు :**

5 వేల ఎకరాలు మెట్ట భూమి లేదా అదే సంఖ్యలో సాగునీటి వసతి గల మెట్టు, పల్లం భూములను భూయజమానుల నుండి సంప్రదింపుల ద్వారా ప్రైవేటు కంపెనీలు సేకరించే సందర్భంలో నిర్వాసితులకు ఎలాంటి పునరావాసం కల్పించనవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన నియమాలలో చెప్పగా, ఆ విస్తీర్ణాన్ని 2000 ఎకరాలుగా నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. భూములు కోల్పోయిన వారికి ఎలాంటి రక్షణ, ప్రత్యామ్నాయ జీవనోపాధి ఏర్పాట్ల బాధ్యత లేకుండా పెద్ద ఎత్తున వ్యవసాయ భూములను దారి మళ్ళించడానికి ఈ నియమాలు సహకరిస్తున్నాయి.

భూములు కోల్పోయిన వారికి ఎలాంటి రక్షణ, ప్రత్యామ్నాయ జీవనోపాధి ఏర్పాట్ల బాధ్యత లేకుండా పెద్ద ఎత్తున వ్యవసాయ భూములను దారి మళ్ళించడానికి ఈ నియమాలు సహకరిస్తున్నాయి.

ఆహార భద్రతకు చట్టం ఇచ్చిన అవకాశాలను ఈ రెండు రాష్ట్రాలు బలహీనపర్చాయి. బహుళ పంటలు పండే వ్యవసాయ భూముల సేకరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి పరిమితి విధించలేదు. కాగా తెలంగాణ ప్రభుత్వంలో మొత్తం వ్యవసాయ భూమిలో 15% అనగా 20 లక్షల ఎకరాలు వరకు వ్యవసాయేతర అవసరాలకు వినియోగించుకోవచ్చని నిర్ణయించింది.



నీటిపారుదల ప్రోజెక్టుల కోసం జరిపే భూ సేకరణ, నిర్వాశితలో ప్రోజెక్టు బాధితులైన షెడ్యూల్డ్ కులాలు, తెగలకు ఇచ్చే నష్టపరిహారాన్ని రెండు రాష్ట్రాలు తగ్గించాయి. నీటిపారుదల ప్రోజెక్టులలో భూములు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ కాని వారికి ఒక ఎకరా భూమి, ఎస్సీ, ఎస్టీలకు వారు ప్రోజెక్టులో ఎంత భూమిని కోల్పోయారో అంత భూమి లేదా 2.50 ఎకరాలు రెండింటిలో ఏది తక్కువ అయితే ఆ విస్తీర్ణం మేరకు భూమిని ఇవ్వాలని కేంద్ర చట్టం చెప్పింది. ఇందుకు విరుద్ధంగా రెండు రాష్ట్రాలు అందరికీ 1 ఎకరా భూమిని ఇవ్వాలని చెప్పాయి. ఇది ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హక్కులను తీసివేయడమే. సాధారణంగా నీటిపారుదల ప్రాజెక్టులలో భూమి కోల్పోయే వర్గాలు ఎస్సీ, ఎస్టీలే వుంటారు.

బహుళ పంటలు పండే భూములు, ప్రైవేటుగా కొనుగోలు చేసి సేకరించుకోదగిన భూముల విస్తీర్ణాన్ని బాగా పెంచివేసిన రెండు ప్రభుత్వాలూ, భూమిలేని చేతి వృత్తుదారులకు ఒకసారి ఇచ్చే నష్టపరిహారంగా కేంద్ర చట్టం నిర్ణయించిన 25,000 రూ॥లు మాత్రం పెంచలేదు.

సేకరిస్తున్న భూమికి చెల్లించవలసిన విలువ మార్కెట్ రేటుకంటే రెండురెట్లు అదనంగా వుండాలని కేంద్ర చట్టం చెప్పగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల భూములకు 1.25 రెట్లు, షెడ్యూల్డ్ ప్రాంతాలకు 1.5 రెట్లు అదనంగా నిర్ణయిస్తే, తెలంగాణ ప్రభుత్వం దీనిని 1.5 రెట్లు, షెడ్యూల్డ్ ప్రాంతాలకు 2 రెట్లుగా నిర్ణయించింది.

రాష్ట్రాల నియమాలను రూపొందించే సందర్భంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికాధిపతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ కంపెనీల యజమానులతో తప్పా ఇతర వర్గాలతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదు. ప్రజలు చర్చలో పాల్గొనడానికి వీలుగా ముసాయిదా ప్రతిపాదనలను తెలుగులో అనువదించి ప్రజలు ముందు వుంచేందుకు రెండు రాష్ట్రాలు ఎలాంటి ఆసక్తిని చూపలేదు.

**రాష్ట్రాల నియమాలను రూపొందించే సందర్భంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామికాధిపతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కార్పొరేట్ కంపెనీల యజమానులతో తప్పా ఇతర వర్గాలతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదు. ప్రజలు చర్చలో పాల్గొనడానికి వీలుగా ముసాయిదా ప్రతిపాదనలను తెలుగులో అనువదించి ప్రజలు ముందు వుంచేందుకు రెండు రాష్ట్రాలు ఎలాంటి ఆసక్తిని చూపలేదు.**

కొత్త భూసేకరణ (ఆర్.ఎఫ్.సి.టి.ఎల్.ఎ.ఆర్.ఆర్.) చట్టానికి నియమాలను రూపొందించే సందర్భంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు భూ సంస్కరణలపై తమ వైఖరి ఏమిటో బయటపెట్టుకున్నాయి. ఎలాంటి పారదర్శకత, జవాబుదారితనం లేకుండా వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు దారి మళ్ళించడానికి, సమాజంలో ఆధిపత్య వ్యవసాయేతర వర్గాల చేతిలో భూమి పోగుపడేందుకు సంకల్పించుకున్నాయని దీనిని బట్టి తెలుస్తుంది. ఈ ప్రక్రియలో వ్యవసాయ కార్మికులు, వాస్తవ సాగుదార్లు తమ జీవనోపాధి, వనరుల నుండి మరింత దూరం అవుతారు. ఈ నేపథ్యంలో వ్యవసాయం చేయనివారి చేతిలో వ్యవసాయం భూములు వుండకూడదని చట్టం వుండాలనుకోవడం ప్రవాహానికి ఎదురు ఈదడమే అవుతుంది. అడ్డంకులు ఏమి ఎదురైనా పౌర సమాజం, బాధిత ప్రజలు కలిసి ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకురాక తప్పదు.



(సమాప్తం)

**సి.హెచ్. రవి కుమార్,** హైదరాబాదు

**ఘడియకు హాజీ, ఘడియకు షాజీ!**



## వాతావరణ మార్పులకు అనుగుణమైన మెట్ట వ్యవసాయంపై శిక్షణ

రంగారెడ్డి జిల్లాలోని కృషి విజ్ఞాన కేంద్రంలోని గల 'సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్' (Center for Research Institute for Dryland Agriculture) సంస్థ 23-11-2015 నుండి 26-11-2015 వరకు నాలుగురోజుల పాటు 'వాతావరణ మార్పులకు అనుగుణమైమ మెట్ట వ్యవసాయం అభివృద్ధిపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో లయ సంస్థకు చెందిన సుస్థిర వ్యవసాయ అభివృద్ధి (ఎన్.ఆర్.ఎం.) విభాగం నుండి 8 మంది స్త్రీలు, 18 మంది పురుషులు మొత్తం 26 మంది సభ్యులు పాల్గొన్నారు. వీరిలో ఎక్కువ మంది తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం మరియు విజయనగరం నాలుగు జిల్లాలకు చెందిన ఆదివాసీ రైతులు మరియు ఎన్.ఆర్.ఎం. కార్యకర్తలు కాగా, ముగ్గురు సంస్థ సిబ్బంది ఉన్నారు.

శిక్షణలో భాగంగా, ప్రస్తుతం భారతదేశంలో సంభవిస్తున్న వాతావరణ మార్పులు, ఫలితంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వీటి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అలాగే రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలైన అంశాల గురించి డా॥ విద్యాశేఖర్ వివరించారు. షేడ్‌నెట్ క్రింద కూరగాయల పెంపకం, అందుకు నారును పెంచడం, మొక్కలు నాటడంలో అవసరమైన జాగ్రత్తలు, నారు పెంపకంలో ట్రేలను ఉపయోగించడం, సస్యరక్షణ చర్యలు, షేడ్ నెట్ పద్ధతిలో కూరగాయలు పెంపకం వల్ల లాభాలను డా॥ జి. శ్రీకృష్ణ తెలియజేసారు.

డా॥ డి. సుధీర్ బహు వార్షిక పశుగ్రాసం యొక్క ప్రాముఖ్యత గురించి చెబుతూ నేడు ఎన్నో రకాల బహు వార్షిక పశుగ్రాసం, గడ్డి జాతి మొక్కలు, ధాన్యపు జాతి, కాయ, ఆకు జాతి మొక్కలు అందుబాటులో ఉన్నాయని, హైబ్రిడ్ నేపియర్-కో - 4, హైబ్రిడ్ నేపియర్-ఆర్.బి.ఎన్. - 13 (పూలే జయంతి), హెడ్జ్ లుస్నర్, స్టైలో మరియు పండ్ల తోటలలో అంతర పంటగా బాగా ప్రాచుర్యం పొందిన గిన్ని గడ్డి మొదలైన రకాలు అనేకం వివరించారు. ఆయా ప్రాంతాలు, నేలల స్వభావం, వాతావరణ పరిస్థితులను బట్టి మనకు అనుకూలమైన గడ్డిని పెంచుకోవచ్చును. మన రాష్ట్రంలో దాదాపు 70% మంది రైతులు వర్షాధారంపై సాగు చేసే చిన్న, సన్నకారు రైతులే. వీరికి వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం సమకూర్చుకోవడానికి పాడి పశువుల పెంపకం చాలా లాభదాయకమైన వృత్తి. ఈ పాడి పశువుల పోషణకు పైన పేర్కొన్న గడ్డి జాతులు చాలా తోడ్పడతాయి. పచ్చిమేత

**శిక్షణలో భాగంగా, ప్రస్తుతం భారతదేశంలో సంభవిస్తున్న వాతావరణ మార్పులు, ఫలితంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వీటి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అలాగే రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలైన అంశాల గురించి డా॥ విద్యాశేఖర్ వివరించారు. షేడ్‌నెట్ క్రింద కూరగాయల పెంపకం, అందుకు నారును పెంచడం, మొక్కలు నాటడంలో అవసరమైన జాగ్రత్తలు, నారు పెంపకంలో ట్రేలను ఉపయోగించడం, సస్యరక్షణ చర్యలు, షేడ్ నెట్ పద్ధతిలో కూరగాయలు పెంపకం వల్ల లాభాలను డా॥ జి. శ్రీకృష్ణ తెలియజేసారు.**

పుష్కలంగా లభించే సమయం (జూలై - జనవరి నెల), కొరతగా వుండే సమయం (ఫిబ్రవరి - జూన్ నెల) రెండింటిలో వేరు వేరు పశుగ్రాసాలను పెంచుకోవచ్చునని తెలియజేస్తారు. వేరు వేరు కాలాల్లో పశువులకు, మేకలకు తరచూ కాళ్ళ దగ్గర, నోట్లోనూ వచ్చే వ్యాధులు, వాటి నివారణల గురించి కూడా ఈయన ఎంతో విపులంగా చెప్పారు.

వాతావరణ మార్పులను తట్టుకొనగలిగే వ్యవసాయ అభివృద్ధి కొరకు జాతీయ స్థాయిలో చిత్తూరు జిల్లాలో 2015 సం.లో ఏర్పాటు చేయబడిన ప్రాజెక్టు (NICRA), విత్తన సంరక్షణ, అంతర పంటల అభివృద్ధి, సస్యరక్షణ, దాని ఇతర కార్యక్రమాలు, ఫలితాల గురించి, వర్షపు నీటి నిలువతో సహా, ఇతర నీటి సంరక్షణ పద్ధతులు, గ్రామ స్థాయిలో వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు నిర్వహణకు చేసుకోవలసిన ఏర్పాట్లు గురించి డా. వై.వి. ప్రసాదు చర్చించారు. వాటర్ షెడ్ల నిర్మాణం, సగటు వర్షపాతం, జలచక్రం, నీటిమట్టం, వర్షపు నీటి సంరక్షణలపై అవగాహన, ఆవశ్యకతలపై డా॥ శ్రీధర్ నాయుడు, వాటర్ బ్యాలెన్స్, విజయవంతంగా నడుస్తున్న ఇతర ప్రాంతాలలోని వాటర్ షెడ్ గ్రామాలు, జిల్లాలు, రాష్ట్రాలు, ఆయా ప్రాంతాల కథలు, వారు సాధించిన విజయాలు, వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్ మార్గదర్శక సూత్రాలు, పద్ధతులు, వాటర్ షెడ్ ఎంపికలో తీసుకోవలసిన జాగ్రత్తలు, యంత్ర, సాంకేతికపరమైన అంశాలు, బడ్జెట్ కేటాయింపు, దాని పంపిణీ, వాటర్ షెడ్ క్రింద సాగుకు సంబంధించిన అంశాలను డా॥ నరసింహులు ఉదాహరణలతో సభ్యులకు వివరించారు.

వాతావరణ మార్పులను తట్టుకొనగలిగే వ్యవసాయ అభివృద్ధి కొరకు జాతీయ స్థాయిలో చిత్తూరు జిల్లాలో 2015 సం.లో ఏర్పాటు చేయబడిన ప్రాజెక్టు (శ్రీగ్రుప్రజు), విత్తన సంరక్షణ, అంతర పంటల అభివృద్ధి, సస్యరక్షణ దాని ఇతర కార్యక్రమాలు, ఫలితాల గురించి, వర్షపు నీటి నిలువతో సహా, ఇతర నీటి సంరక్షణ పద్ధతులు, గ్రామ స్థాయిలో వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు నిర్వహణకు చేసుకోవలసిన ఏర్పాట్లు గురించి డా. వై.వి. ప్రసాదు చర్చించారు.

అలాగే ఆహార పరిపోషకాలు, వ్యవసాయంలో అధిక శ్రమను తగ్గించే పనిముట్లు, పరికరాల వినియోగం, వివిధ పంటలకు సంబంధించి వివిధ రకాల పనులలో ధరించాల్సిన లేక ఉపయోగించాల్సిన రకరకాల పరికరాలను గురించి శ్రీమతి విద్యాధరణి చాలా వివరంగా తెలియజేసారు. సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా॥ జి.ఆర్.రావు అగ్రో-ఫారెస్ట్రి, చెట్ల నుండి పండించే వివిధ రకాల పంటలు, అడవి జాతికి చెందిన చెట్లు, వాటి సాగు, లక్క, మైనం, జిగురు మొదలైన ఉత్పత్తులకు సంబంధించి చాలా విషయాలు చెప్పారు.

ఆదివాసీ రైతులు తాము ఇక్కడకు వచ్చి చాలా ఉపయోగకరమైన విషయాలు నేర్చుకొన్నామని చెప్పారు. రైతులు నేర్చుకొన్న వివిధ రకాల సుస్థిర వ్యవసాయ పద్ధతులను వారు గ్రామాలకు తిరిగి వెళ్ళిన తరువాత, తమ పొలాల్లో ఆచరణలో పెట్టాలని, తద్వారా తమ మెట్ట వ్యవసాయంలో తగిన దిగుబడిని, లాభాలను సాధించాలని, అలాగే కార్యకర్తలు వీటి అమలు విషయంలో రైతులకు మరింత అవగాహనను కల్పించి ప్రోత్సహించాలని అలాగే వారికి అన్ని విధాలా సహకరించాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.






**బి. సూర్యం** (సి.బి.ఒ. మెంబర్)
మల్లుగూడ, విజయనగరం జిల్లా
సెల్ 94943 26024

**ఊరవకొండ వుటంగీ, రామునిపట్నం రటంగీ, పెనుగొండ పటంగీ? (ఉట్టె, పెట్టె, రాట్నం)**



# అటవీ భూములు - ఉపాధి హామీ - ఆదివాసీలు

సెప్టెంబరు 22వ తేదీన ఆదివాసీలతో కలసి పనిచేస్తున్న సంస్థలు, సంఘాలు, ఆదివాసీ ప్రతినిధులతో కూడిన బృందం ఒకటి తెలంగాణా, ఆంధ్రా రాష్ట్ర ప్రభుత్వాల గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను కలసి రెండు రాష్ట్రాలలో అటవీ హక్కుల చట్టం అమలు తీరుపైన, ప్రభుత్వాలు చేయవలసిన పనులపైన తమ అభిప్రాయాలను, అనుభవాలను తెలియజేసే ప్రయత్నం చేసాయి. ఉన్నతాధికారుల నుండి ఉత్సాహం కల్గించే సానుకూల మాటలేవి రాలేదు సరికదా, "సమస్యలు చెప్పుకుందాం" అని వెళ్ళిన బృందానికి వారు తిరిగి తమ సమస్యల గోడు వినిపించారు. ఈ బృందం సభ్యులు ఉదయం 10 గంIIల నుండి మధ్యాహ్నం 1 గంIIవరకు వారికి తమ ప్రాంతాలలో అటవీ హక్కుల చట్టం అమలుతీరును వివరించారు. ఈ చర్చల సారాంశం, వారు అధికారుల ముందు పెట్టిన ప్రతిపాదనలను, అందులో భాగంగానే ఆదివాసీ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకానికి, అటవీ భూములకు మధ్య వున్న సంబంధాలను వివరించడం ఈ వ్యాస లక్ష్యం.

**సెప్టెంబరు 22వ తేదీన ఆదివాసీలతో కలసి పనిచేస్తున్న సంస్థలు, సంఘాలు, ఆదివాసీ ప్రతినిధులతో కూడిన బృందం ఒకటి తెలంగాణా, ఆంధ్రా రాష్ట్ర ప్రభుత్వాల గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను కలసి రెండు రాష్ట్రాలలో అటవీ హక్కుల చట్టం అమలు తీరుపైన, ప్రభుత్వాలు చేయవలసిన పనులపైన తమ అభిప్రాయాలను, అనుభవాలను తెలియజేసే ప్రయత్నం చేసాయి.**

## అటవీ హక్కుల చట్టం :

మరీ లోతుల్లోకి పోకుండా కొత్తగా చదివే వారి కోసం కొన్ని పరిచయ వాక్యాలతో అటవీ హక్కుల చట్టాన్ని గూర్చి తెలియజేస్తాను. అటవీశాఖ ఆధీనంలో వుండి ఆదివాసీల సాగు అనుభవంలో వున్న మరియు సాముదాయక అవసరాలను కలిగివున్న భూమిపై వారి హక్కులను గుర్తించడానికి 2006 సంవత్సరం డిసెంబరు 18న పార్లమెంటు ఈ చట్టాన్ని ఆమోదించింది. ఇది 2007 నుండి అమలులోకి వచ్చింది. 2008లో ఈ చట్టానికి నియమాలను రూపొందించారు. ఆ కమిటీకి అధ్యక్షులుగా స్వర్గీయ శ్రీ ఎస్.ఆర్. శంకరన్ వ్యవహరించారు. ఇక 2012లో ముందు చేసిన నియమాలకు కొన్ని సవరణలను తెచ్చారు. చట్టం అమలులోకి వచ్చి 9 సంవత్సరాలు గడిచింది. 2009 తరువాత ఈ చట్టంపై దృష్టిపెట్టలేదని, అందరూ నిద్దరపోయారని రెండు రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖల అధికారులు ఎలాంటి అరమరికలు లేకుండా ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. కనీసం అంతవరకు నిజాయితీని ప్రదర్శించారు, శుభం.

## ఇప్పటి వరకు ఏం జరిగింది

రెండు రాష్ట్రాల నుండి మనకు లభిస్తున్న గణాంకాల ప్రకారం తేది 31-10-2013

నాటికి చట్టం అమలు తీరు ఈ క్రింది విధంగా వుంది.

| వ. సం॥ | రాష్ట్రం | వ్యక్తిగత క్లయిము ఫేజ్ 1&2 | విస్తీర్ణం | ఆమోదించిన క్లయిములు | విస్తీర్ణం | తిరస్కరించిన క్లయిములు | విస్తీర్ణం | అపరిష్కృతంగా ఉన్న క్లయిములు | విస్తీర్ణం |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1. | ఆంధ్ర | 166441 | 352592 | 72807 | 170423 (48%) | 69127 | 132724 | 24507 | 49443 |
| 2. | తెలంగాణ | 230968 | 832914 | 94925 | 305479 (37%) | 92700 | 348810 | 43973 | 178125 |

అటవీ హక్కుల చట్టాన్ని అనుసరించి 2005 డిసెంబరు 13కు ముందు వరుసగా 3సం॥రాల పాటు సాగు అనుభవంలో ఉన్న ఆదివాసీలు 10 ఎకరాలకు మించకుండా పట్టా హక్కులు పొందడానికి అర్హులు. తమ గ్రామ సరిహద్దులలోని ఉమ్మడి అవసరాలు, చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై కూడా వారు హక్కులు పొందగలరు. గ్రామంలోని ప్రజల మౌలిక అవసరాల కోసం – అనగా పాఠశాల, కమ్యూనిటీ హాలు, ఆటస్థలం వగైరాకు – కొంత భూమిని ఉపయోగించవచ్చని, అటవీ భూమిలో వున్న అటవీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చుకోవాలని చట్టం చెపుతుంది. పైన మనం చూసిన గణాంకాలు ఇందులో మొదటి అంశానికి సంబంధించిన ప్రగతిని మాత్రమే తెలియజేస్తాయి. ఈ గణాంకాలను పైపైన చూసినా మనకు సులువుగా అర్థమయ్యే సంగతి ఏమిటంటే, సగానికి సగం క్లయిములు తిరస్కరణకు గురైనాయి. 2009 తరువాత చట్టం అమలుపై ఎలాంటి చర్చ, సమీక్ష లేదు. క్షేత్రస్థాయిలో కొన్ని సంఘాలు, సంస్థలు ఎంతగా అరచి గీ పెట్టినా పై స్థాయి నుండి ఒత్తిడి లేకపోయేసరికి అధికారులు పట్టించుకోవడం మానేశారు. అటవీ హక్కుల చట్టం అమలును పర్యవేక్షించడానికి "నోడల్ ఏజన్సీ" బాధ్యతను గిరిజన సంక్షేమశాఖకు అప్పగించారు. 'నోడల్ ఏజన్సీ' అంటే మాకేమీ అధికారాలు వుండవు. 'లెటర్సు' రాయడమే అని ఒక ఉన్నతాధికారి దీనికి అర్థం చెప్పారు.

**ఈ గణాంకాలను పైపైన చూసినా మనకు సులువుగా అర్థమయ్యే సంగతి ఏమిటంటే, సగానికి సగం క్లయిములు తిరస్కరణకు గురైనాయి. 2009 తరువాత చట్టం అమలుపై ఎలాంటి చర్చ, సమీక్ష లేదు. క్షేత్రస్థాయిలో కొన్ని సంఘాలు, సంస్థలు ఎంతగా అరచి గీ పెట్టినా పై స్థాయి నుండి ఒత్తిడి లేకపోయేసరికి అధికారులు పట్టించుకోవడం మానేశారు.**

### హక్కుల నిర్ధారణ ఎలా?

దీనికోసం కూడా రెండు మాటలు తెలుసుకొని సమస్యల ఆవరణలోకి వెళ్దాం. అటవీ హక్కుల నిర్ధారణలో మూడు దశలు ఉన్నాయి. అవి 1. గ్రామసభ దశ, 2. సబ్ డివిజనల్ కమిటీ దశ, 3. జిల్లా స్థాయి కమిటీ దశ.

**గ్రామసభ దశ :** హక్కుల నిర్ధారణ పొందగోరే వ్యక్తులు తమ క్లయిములను గ్రామసభకు అందజేస్తారు. షెడ్యూల్డ్ (ఆదివాసీ) ప్రాంతాలలో "గ్రామసభ" అంటే ఏమిటో పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టంలో (PESA – పెసా) నిర్వచించారు. (ఆ వివరాలలోకి ఇక్కడ వెళ్ళబోవడం లేదు). గ్రామసభ పరిధిలోకి వచ్చే ఆవాస గ్రామాలలో, అటవీ భూములున్న ఆవాస గ్రామాలకు, అదే గ్రామంలోని గ్రామసభ సభ్యుల నుండి అటవీ హక్కుల కమిటీ (F.R.C.)ని ఏర్పాటు చేసుకోవాలి. గ్రామసభ తన వద్దకు వచ్చిన ధరఖాస్తులను ఈ కమిటీకి అప్పగిస్తుంది. ఈ కమిటీ ప్రతి క్లయిమును పరిశీలించి, విచారించి, తన సిఫార్సులతో గ్రామసభ ముందు వుంచుతుంది. క్లయిముదారు కోరిన విధంగా పట్టా పొందడానికి అర్హుడు అవునా/కాదా అన్న విషయాన్ని గ్రామసభ చర్చించి,



**తల్లి లేని పిల్ల, ఉల్లి లేని కూర**

తన అభిప్రాయాన్ని తీర్మానం రూపంలో సబ్-డివిజనల్ కమిటీకి (SDLC) తెలియజేస్తుంది.

**సబ్-డివిజనల్ కమిటీ :**

రెవెన్యూ డివిజినల్ అధికారి లేదా సబ్-కలెక్టరు అధ్యక్షతన వుండే ఈ కమిటీలో అటవీశాఖ అధికారులు, పంచాయితీరాజ్ ప్రజాప్రతినిధులు సభ్యులుగా వుంటారు. గ్రామసభ నుండి ఈ కమిటీకి చేరే ప్రతిపాదనలను వారు పరిశీలించి తాము ఆమోదం తెల్పిన క్లయిములను జిల్లాస్థాయి కమిటీకి (DLC) పంపిస్తారు.

**జిల్లాస్థాయి కమిటీ :**

జిల్లాస్థాయి కమిటీకి జిల్లా కలెక్టరు అధ్యక్షునిగా వుంటారు. ఇందులో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి (P.O. ITDA) లేదా జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లాస్థాయి అటవీ అధికారులు, జిల్లా పరిషత్తులోని ఆదివాసీ సభ్యులు, సభ్యులుగా వుంటారు. సబ్-డివిజనల్ కమిటీ నుండి తమకు అందిన క్లయిములను ఈ కమిటీ పరిశీలిస్తుంది. ఈ కమిటీ అంగీకరించిన క్లయిములకు హక్కు పత్రాలు లభిస్తాయి.

సంక్షిప్తంగా ఇవి దశలు. ముందు ఇచ్చిన గణాంకాలలో తిరస్కరణకు గురైన క్లయిములు అధికంగా వున్నాయని మనం గుర్తించాం. ప్రధానంగా ఇవి సబ్ డివిజనల్, జిల్లాస్థాయి కమిటీల నుండి వున్నాయి (ఆ విభజన గణాంకాలలో ఇవ్వలేదు). 2009 తరువాత చట్టం అమలు ఆగిపోయిందని ముందు అనుకున్నాం. ఇప్పుడు ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో చూద్దాం. సమస్యలు చాలా వున్నాయి. వాటన్నింటిని ఇక్కడ ఏకరువు పెట్టదలచుకోలేదు. ముఖ్యమైన వాటిని పరిశీలిద్దాం.


జిల్లాస్థాయి కమిటీకి
జిల్లా కలెక్టరు అధ్యక్షునిగా
వుంటారు. ఇందులో సమగ్ర
గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు
అధికారి (P.O. ITDA) లేదా జిల్లా
గిరిజన సంక్షేమ అధికారి,
జిల్లాస్థాయి అటవీ అధికారులు,
జిల్లా పరిషత్తులోని ఆదివాసీ
సభ్యులు, సభ్యులుగా వుంటారు.
సబ్-డివిజనల్ కమిటీ నుండి
తమకు అందిన క్లయిములను
ఈ కమిటీ పరిశీలిస్తుంది.
ఈ కమిటీ అంగీకరించిన
క్లయిములకు హక్కు
పత్రాలు లభిస్తాయి.


**సమీక్ష / పర్యవేక్షణ ఆగిపోయింది :**

ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమం, విభజన, సాధారణ ఎన్నికలు, కేంద్రంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాల ఏర్పాటు వారికి ఆదివాసీలు, వారి సమస్యలపై వున్న అవగాహన, ఆసక్తి, ఉద్యోగుల బదిలీలు, నిధుల కొరత వీటన్నిటి కారణంగా అటవీ హక్కుల చట్టం అమలుతీరుపై ప్రభుత్వాల స్థాయిలో సమీక్ష, పర్యవేక్షణ ఆగిపోయింది. 2010 తరువాత గిరిజన సంక్షేమశాఖలోకి వచ్చిన అధికారులు చాలామందికి అసలు ఇటువంటి చట్టం ఒకటి వుందని చెప్పినవారు కూడా లేరు. ఈ మధ్యకాలంలో ప్రధానమంత్రి సమీక్ష చేయడంతో కేంద్ర గిరిజన సంక్షేమశాఖవారు ఉలిక్కిపడి లేచి, రాష్ట్ర ప్రభుత్వాల కార్యదర్శులతో మంతనాలు ప్రారంభించారు. అభివృద్ధి ప్రోజెక్టులకు అటవీభూములు అప్పగించాలంటే ముందుగా ఆ ప్రాంతాలలో అటవీహక్కుల గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ అవసరం నుండి ప్రధానమంత్రి సమీక్ష జరిగిందని మనం గుర్తుంచుకోవాలి.


ఈ మధ్యకాలంలో
ప్రధానమంత్రి సమీక్ష
చేయడంతో కేంద్ర గిరిజన
సంక్షేమశాఖవారు ఉలిక్కిపడి లేచి,
రాష్ట్ర ప్రభుత్వాల కార్యదర్శులతో
మంతనాలు ప్రారంభించారు.
అభివృద్ధి ప్రోజెక్టులకు
అటవీభూములు అప్పగించాలంటే
ముందుగా ఆ ప్రాంతాలలో
అటవీహక్కుల గుర్తింపు
ప్రక్రియను పూర్తి చేయాలి.
ఈ అవసరం నుండి
ప్రధానమంత్రి సమీక్ష జరిగిందని
మనం గుర్తుంచుకోవాలి.


**బలహీనపడిన ఆదివాసీల స్వరం :**

13 జిల్లాల ఆంధ్ర, 10 జిల్లాల తెలంగాణా రాష్ట్రాలు ఏర్పడటంతో 9 జిల్లాల ఆదివాసీ ప్రాంతం రెండుగా చీలి రెండు రాష్ట్రాలలోను ఆదివాసీల గుర్తింపు బలహీనపడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన సంక్షేమశాఖను సాంఘిక సంక్షేమశాఖ మంత్రికి అప్పగించారు. తెలంగాణాలో గిరిజన సంక్షేమం, సాంఘిక సంక్షేమం దేనికీ మంత్రిలేదు. ఇది శాఖ నిర్వహణపై ప్రభావం చూపించింది. ఇది అటవీ హక్కుల చట్టం మాత్రమేకాదు మొత్తంగా గిరిజన సంక్షేమం, రక్షణలపైనే తీవ్ర ప్రభావం చూపిస్తున్న అంశం. ఇక క్షేత్రస్థాయిలో కొన్ని ముఖ్యమైన సమస్యలను తెలుసుకుందాం.



**తిరస్కరణకు గురైన క్లయిములు :**

సబ్-డివిజనల్ లేదా జిల్లాస్థాయి కమిటీలలో క్లయిములు తిరస్కరణకు గురైతే ఆ సమాచారాన్ని సంబంధిత గ్రామసభలకు తెలియజేయాలి. కాని అలా జరగడం లేదు. స్థానికంగా పనిచేసే సంస్థల ప్రతినిధులు ఎవరైనా ఆసక్తి వుండి సమాచార హక్కు చట్టం ద్వారా సేకరిస్తే తెలుస్తుంది, లేకపోతే లేదు. తిరస్కరణకు గురైన క్లయిములను తిరిగి గ్రామసభకు పంపిస్తే వారు వాటిని తిరిగి పరిశీలించే అవకాశం వుంది. అది జరగటం లేదు.

సబ్-డివిజనల్ లేదా జిల్లాస్థాయి కమిటీలలో క్లయిములు తిరస్కరణకు గురైతే ఆ సమాచారాన్ని సంబంధిత గ్రామసభలకు తెలియజేయాలి. కాని అలా జరగడం లేదు. స్థానికంగా పనిచేసే సంస్థల ప్రతినిధులు ఎవరైనా ఆసక్తి వుండి సమాచార హక్కు చట్టం ద్వారా సేకరిస్తే తెలుస్తుంది, లేకపోతే లేదు. తిరస్కరణకు గురైన క్లయిములను తిరిగి గ్రామసభకు పంపిస్తే వారు వాటిని తిరిగి పరిశీలించే అవకాశం వుంది. అది జరగటం లేదు.

**గ్రామసభలు - అటవీ హక్కుల కమిటీలు :**

పెసా (PESA) చట్టం 1998లో వస్తే వాటికి నియమాలు 2011లో తెచ్చారు. ఈ మధ్యకాలంలో షెడ్యూల్డ్ ప్రాంతాల్లో కూడా సాధారణ పంచాయితీరాజ్ చట్ట నియమాల ప్రకారమే పాలనా వ్యవహారాలు నడిపారు. 2006లో గ్రామ పంచాయితీలోని గ్రామాలన్నింటికీ కలిపి అటవీ హక్కుల కమిటీని వేసారు. 2011 పెసా (PESA) నియమాల తరువాత 2013, 2014లలో మాత్రమే ఏజన్సీ పంచాయితీలలో గ్రామసభలను నిర్వహించి, వాటికి ఎన్నికలు జరిపారు. అటవీ హక్కుల చట్టం 2012 సవరణ నియమాల ప్రకారం ఆవాసాల వారీగా అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేయలేదు. పోనీ గ్రామసభల వారీగానైనా వాటిని ఏర్పాటు చేయలేదు. 2006లో వేసిన కమిటీలను నేటికీ కొనసాగిస్తున్నారు. దీనివలన క్షేత్రస్థాయిలో చాలా సమస్యలు వస్తున్నాయి. ఇప్పుడు తూర్పుగోదావరి జిల్లాలో కలిసిన పూర్వపు భద్రాచలం డివిజన్ ఏజెన్సీ గ్రామాలలో తప్పా, మిగిలిన చోట్ల ఎక్కడా ఆవాస స్థాయి లేదా గ్రామసభ స్థాయి అటవీ హక్కుల కమిటీలు లేవు.

**జరగని సమావేశాలు :**

సబ్-డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీ సమావేశాలు జరగటం లేదు. సబ్ డివిజన్ కమిటీలో ఆమోదం పొంది జిల్లా వరకు వచ్చి, ఆగిపోయిన క్లయిమ్స్ వున్నాయి. కొన్ని సబ్-డివిజనల్ కమిటీ స్థాయికి వచ్చి ఆగిపోయినవీ వున్నాయి. ముందుగా వాటిని పరిష్కరించమని ప్రభుత్వాలను కోరడం జరిగింది. క్రమం తప్పకుండా సమావేశాలు జరపడంతోపాటు జిల్లాలో ఆదివాసీలతో, అటవీ హక్కులపై పనిచేస్తున్న సంస్థలను ఈ సమావేశాలకు పరిశీలకులుగా ఆహ్వానించాలని రెండు రాష్ట్రాల అధికారులను కోరడం జరిగింది.

సబ్-డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీ సమావేశాలు జరగటం లేదు. సబ్ డివిజన్ కమిటీలో ఆమోదం పొంది జిల్లా వరకు వచ్చి, ఆగిపోయిన క్లయిమ్స్ వున్నాయి. కొన్ని సబ్-డివిజనల్ కమిటీ స్థాయికి వచ్చి ఆగిపోయినవీ వున్నాయి. ముందుగా వాటిని పరిష్కరించమని ప్రభుత్వాలను కోరడం జరిగింది.

**నిధులు ఇచ్చాం / డబ్బు లేదు**

క్షేత్రస్థాయిలో అధికారులను కలసినప్పుడు అటవీహక్కుల చట్టం అమలు చేసేందుకు తమకు సిబ్బంది ముఖ్యంగా సర్వే సిబ్బంది లేరని, నిధులు లేవని వారు చెపుతుంటారు. రాష్ట్రస్థాయి అధికారులు మాత్రం నిధుల కొరత లేదని అంటున్నారు. ఏది నిజమో తెలీదు.

**సైంధవుడు - అటవీశాఖ :**

రెండు రాష్ట్రాలలోనూ అటవీ హక్కుల చట్టం అమలులో ప్రధానంగా సహాయ నిరాకరణ వచ్చేది అటవీ శాఖ నుండే. గ్రామసభ నుండి జిల్లా కమిటీ వరకు ప్రతిదశలోను వీరు అడ్డంపడుతూ వుంటారు. సర్వే జరిపి, గ్రామసభ అమోదించిన విస్తీర్ణాలను అటవీ శాఖ అధికారులు ఏకపక్షంగా తగ్గించివేసిన సందర్భాలు కోకొల్లలు.



ఏటవతల ఏనుగు తలకాయలు తగల బడుతున్నాయి? (ఇటుకబట్టి)

శ్రీకాకుళం జిల్లా, భామిని మండలంలో ఒక గిరిజన మహిళకు ఇచ్చిన పట్టాలో 3 సెంట్లు (0.03 ఎకరాలు) నమోదు చేసారు. 10 ఎకరాల సాగును 10 సెంట్లు క్రింద మార్చేసిన సందర్భాలూ వున్నాయి. అటవీ హక్కుల కమిటీ సభ్యులు భూములు పరిశీలనకు వెళ్ళినప్పుడు అటవీశాఖ సిబ్బంది రారు. తీరా రికార్డు అంతా తయారుచేస్తే, పరిశీలనలో తాము లేము గనుక ఆమోదించమని అడ్డం తిరుగుతారు. అటవీ హక్కుల చట్టం అమలుపరచి ఆదివాసీల హక్కులను గుర్తించడానికి ప్రతిదశలోను అడ్డంపడే వీరు అభివృద్ధి ప్రాజెక్టులకు అటవీ భూమి కావాలని రాజకీయ నాయకత్వం అడిగిన మరుక్షణం సమరోత్సహంతో అటవీ భూముల అప్పగింతకు సిద్ధమైపోతుంటారు. వారికి ఎక్కడా ఒక్క అభ్యంతరం చెప్పిన దాఖలాలు మనకు కల్పించవు.

అటవీ హక్కుల చట్టం
అమలుపరచి ఆదివాసీల
హక్కులను గుర్తించడానికి
ప్రతిదశలోను అడ్డంపడే వీరు
అభివృద్ధి ప్రాజెక్టులకు అటవీ
భూమి కావాలని రాజకీయ
నాయకత్వం అడిగిన
మరుక్షణం సమరోత్సహంతో
అటవీ భూముల
అప్పగింతకు సిద్ధమైపోతుంటారు.
ఎక్కడా ఒక్క అభ్యంతరం
చెప్పిన దాఖలాలు
మనకు కల్పించవు.

**సమాచారం లేదు / శిక్షణ లేదు.**

ఆదివాసీ ప్రాంతాలలో పనిచేసే ప్రభుత్వశాఖల అధికారులకు సమాచారం లేదు, శిక్షణ లేదు. కొత్తగా ఎంపికైన గ్రామసభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, అటవీహక్కుల కమిటీ సభ్యులు ఎవరికీ సమాచారం ఇచ్చే నాధుడు లేదు. సంస్థలు పనిచేస్తున్నచోట్లు వారి వనరులతో, శక్తిమేరకు కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి, లేనిచోట లేదు.

**అటవీ భూములు - ఉపాధి హామీ :**

ఆదివాసీ గ్రామాలలో ముఖ్యంగా లోతట్టు ఆదివాసీ గ్రామాలలో అటవీ భూములు సాగుచేస్తున్న ఆదివాసీలకు భూమి అభివృద్ధికి చాలా ఆర్థిక సహాయం కావాలి. అటవీ హక్కుల చట్టం క్రింద వారికి హక్కులు లభిస్తే ఆ భూములలో ఉపాధి హామి పథకం ఉపయోగించి భూమి అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవచ్చు. హక్కులు నిర్ధారణ జరగని చోట ఉపాధి పథకం క్రింద పనులు చేయడాన్ని అటవీశాఖ అడ్డుకుంటున్నది. ఇది ఏజెన్సీ ప్రాంతాలలో ఉపాధి హామి పథకం అమలుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపిస్తుంది.

2015-2016 ఆర్థిక సంవత్సరం 23-9-2015 నాటికి రెండు రాష్ట్రాలలో ఉపాధి హామి పథకం అమలు తీరు ఎలా వుందంటే - ఆంధ్రరాష్ట్రంలోని 5 జిల్లాల షెడ్యూల్డ్ ప్రాంతంలో 42 మండలాలు, 697 గ్రామ పంచాయితీలు వున్నాయి. వీటిలో 4,24,103 జాబ్‌కార్డులు వుంటే పని కల్పించింది కేవలం 2,53,665 జాబ్‌కార్డులకే, సగటు పని దినాలు 50 రోజులు, సగటు వేతనం 137 రూ॥లు. ఇక 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు 25,289 మాత్రమే.

ఆదివాసీ గ్రామాలలో
ముఖ్యంగా లోతట్టు
ఆదివాసీ గ్రామాలలో
అటవీ భూములు సాగుచేస్తున్న
ఆదివాసీలకు భూమి
అభివృద్ధికి చాలా ఆర్థిక
సహాయం కావాలి. అటవీ
హక్కుల చట్టం క్రింద వారికి
హక్కులు లభిస్తే ఆ భూములలో
ఉపాధి హామి పథకం
ఉపయోగించి భూమి
అభివృద్ధి కార్యక్రమాలు
విస్తృతంగా చేపట్టవచ్చు.

అదే తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే, షెడ్యూల్డ్ ప్రాంతాలు వున్న జిల్లాలు మూడు, మండలాలు 72, గ్రామ పంచాయితీలు 698. ఇందులో 5,68,812 కుటుంబాలకు జాబ్‌కార్డులు ఇచ్చారు. 1,96,117 కుటుంబాలకు పని కల్పించారు. సగటు పనిదినాలు 38 రోజులు, సగటు వేతనం 134 రూ॥లు. వందరోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలు కేవలం 7,674 మాత్రమే.

ఈ గణాంకాలు చూస్తే చాలు మనకు ఆదివాసీ ప్రాంతాలలో ఉపాధి హామి పథకం అమలు ఎంత ఘోరంగా వున్నదో తెలుస్తుంది. నిజానికి పంచాయితీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టం ఈ మూడు ఆదివాసీలకు "పాలన, భూమి, ఉపాధి" అనే మూడు జీవధాతువులను ఇచ్చే గొప్ప విప్లవాత్మక చట్టాలు, కాకపోతే అమలుకావడం లేదంతే!



**- పి.ఎస్. అజయ్‌కుమార్, MSW**






## ఆదివాసీల సమస్యలపై అధికారులకు వినతి

కురుపాం మండలంలోగల భీంపురం ఆదివాసీ గ్రామ సమీపంలో గల గెడ్డకు కల్వర్టు మంజూరై టెండరు అయినప్పటికి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ నిర్మాణం చేయలేదని, ఈ సమస్య గురించి అధికారులకు చెప్తుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదని, ఈ కారణంగా ఆదివాసీ ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని, కావున ఇప్పటికైనా కల్వర్టు నిర్మాణం చేయుటకు చర్యలు తీసుకోవాలని, అలాగే కురుపాం మండలంలోగల "పనసభద్ర" ఆదివాసీ గ్రామ సమీపంలో "బొండిగెడ్డ" "దేకురురాయి" గెడ్డలో మినీరిజర్వాయర్లు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరడమైనదని తెలిపారు.

విజయనగరం, కురుపాం మండలంలో గల తూర్పు ముఠా ఏజెన్సీ ప్రాంతంలోగల మారుమూల గ్రామమైన "నాగర" కు 2-10-2015 తేదిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సోభా స్వాతీరాణి వచ్చిన సందర్భంలో ఏ.పి. ఆదివాసీ చైతన్య సేవా సంఘం సభ్యులు అడవిబిడ్డల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందించినట్లు సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆరిక సూర్యనారాయణ, ఆరిక విప్లవకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

గుమ్మలక్ష్మీపురం మండలంలో గల "సీమలగూడ" ఆదివాసీ గ్రామానికి సమీపంలో మినీ రిజర్వాయర్ నిర్మాణం చేస్తామని మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు హామీ యిచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికి మారుతున్న ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించు కోవడంలేదని, ఇప్పటికైనా స్పందించి రిజర్వాయర్ నిర్మాణం చేయుటకు చర్యలు తీసుకోవాలని, ఐ.టి.డి.ఏ సబ్ ప్లాన్ మండలాల్లోగల కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మ వలస, కొమరాడ, సాలూరు, తదితర మండలాల్లోగల గ్రామాలైన భీంపురం, దొంగల భారామణి, పెద్దతర ఆదివాసీ గ్రామాలలో సోలార్ రక్షిత మంచినీటి పథకాలు మంజూరు చేయాలని, కురుపాం మండలంలోగల భీంపురం ఆదివాసీ గ్రామ సమీపంలో గల గెడ్డకు కల్వర్టు మంజూరై టెండరు అయినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ నిర్మాణం చేయలేదని, ఈ సమస్య గురించి అధికారులకు చెప్తుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదని, ఈ కారణంగా ఆదివాసీ ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని, కావున ఇప్పటికైనా కల్వర్టు నిర్మాణం చేయుటకు చర్యలు తీసుకోవాలని, అలాగే కురుపాం మండలంలోగల "పనసభద్ర" ఆదివాసీ గ్రామ సమీపంలో "బొండిగెడ్డ" "దేకురురాయి" గెడ్డలో మినీరిజర్వాయర్లు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరడమైనదని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

అలాగే ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని 19-10-2015 తేదిన శ్రీకాకుళంజిల్లా కలెక్టరు లక్ష్మీనరశింహం గారికి గ్రీవెన్స్ సెల్‌లో వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

శ్రీకాకుళం ఆర్.టి.సి. డిపో నుండి విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలంలోని "కేదారిపురం" ఆదివాసీ గ్రామానికి నడుస్తున్న గత 30 సం॥ల నుండి నైట్‌హాల్ట్ బస్సు గత కొద్ది నెలలుగా నిలిపి వేయడం జరిగింది. దీని వలన రెండు జిల్లాలకు చెందిన సీతంపేట,

తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదురునా?

దోనుబాయి, మొగధార, పెధరామ, పొల్ల, దొరపాడు, కిల్లాడ, దండుసూర, నీలకంఠాపురం, గంగన్నదొరవలస, మర్రిమానుగూడ, సప్పగొత్తిలి, కోలిస, ధర్మలక్ష్మీపురం, గుమ్మలక్ష్మీపురం, మొండెంఖల్లు, గుంజరాడ, లేవిడి, రెల్ల, దుమ్మంగి, బొద్దిడి, పెధఖర్జ, కొత్తగూడ, జెకెపాడు, కేదారిపురంకోలనీ తదితర సుమారు 200ల గ్రామాల ఆదివాసీ ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. విజయనగరం జిల్లా ఏజన్సీ ప్రాంతాలలోగల ఆదివాసీ యువతీ యువకులు శ్రీకాకుళంలో చదువుకోవడానికి వెళుతుంటారు. ఈ బస్సు రావడంవలన ఈ ఆదివాసీ గ్రామాలకు చాలా ఉపయోగపడుతున్నప్పటికీ బస్సు నిలిపి వేయడం జరిగింది. ఈ విషయంపై డిపోమేనేజరుతో ఫోన్‌లో సంప్రదించగా రోడ్డు బాగులేని కారణంగా నిలిపివేసామని అన్నారు. ఇప్పటికైనా తక్షణమే నైట్‌హాల్ట్ బస్సును పునరుద్ధరించాలని కోరడమైంది. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీచేస్తామని నిరుద్యోగ అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించి, నేటికీ భర్తీ చేయకపోవడం వలన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతీయువకులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని, సీతంపేట ఐ.టి.డి.ఏ ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న ఆశ్రమ పాఠశాల బిల్డింగ్‌లు తదితర ప్రభుత్వ భవనాలను పెయింటింగ్ కొరకు ఆదివాసీ నిరుద్యోగులకు అప్పజెప్పి ఉపాధి కల్పించాలని, సీతంపేట ఐ.టి.డి.ఏ ద్వారా చేపడుతున్న వివిధ పథకాలు కుట్టుమిషన్ ట్రైనింగ్, సెల్ రిపేరింగు, తాపీ ట్రైనింగ్, డ్రైవింగ్‌కు మొదలైన వాటి నిర్వహణ గిరిజనేతర స్వచ్ఛంద సంస్థలకు అప్పగించకుండా గిరిజన సంస్థ అయిన ఐ.టి.డి.ఏ లేక ఆదివాసీ సంస్థలు, సంఘాలకు మాత్రమే భాగస్వామ్యం కల్పించడం ద్వారా ఆదివాసీలకు ఉపాది కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కోరడమైనది.

2-11-2015 తేదీన విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల తహశీల్దారును కలసి, గుమ్మలక్ష్మీపురాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వినతిపత్రం అందించడం జరిగింది. గుమ్మలక్ష్మీపురం మండలంలో అనేక గ్రామపంచాయితీలు కొండలపైన ఉన్నందున ఆపరిధిలో గల ఆదివాసీ గ్రామాలలో పూర్తిస్థాయిలో వరి ఊడుపులు జరగలేదని, కొన్నిచోట్ల రైతులు ఏదోలా నాట్లు వేసి, ఊడ్చినప్పటికీ వర్షాలులేక తీవ్రమైన ఎండల కారణంగా వరిచేలు పూర్తిగా ఎండిపోతున్నాయని, ఈ మండలంలోగల చాలా భూములు వర్షాధారంపైనే పండుతాయని, ఈ పరిస్థితుల్లో ఆదివాసీ రైతులు జీవనోపాధికి ఇబ్బంది పడుతున్నారని, ఇటు ఉపాధిపనులు ప్రారంభించక, అటు కరువు కమ్ముకొస్తున్న పరిస్థితుల్లో దుర్భలమైన జీవితం గడుపుతున్నారని వివరించడమైంది. రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం 7 జిల్లాల్లో గల వివిధ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ, విజయనగరంజిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకపోవడం అన్యాయమని, ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పరిశీలన చేసి గుమ్మలక్ష్మీపురం మండలంతోపాటు, కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, సాలూరు, పాచిపెంట తదితర సబ్‌ప్లాన్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, ఆదివాసీ రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఈ కార్యక్రమాల్లో సంఘ సభ్యులు ఆరిక స్వరాజ్యం, హిమరిక సీతయ్య, చంద్రశేఖర్, లక్ష్మయ్య, మాధవరావు, అర్జున్, సుదర్శన్, మల్లేసు, ప్రతాప్, జయప్రకాష్, సుబ్బారావు, బిడ్డిక యువరాజు, వివిధ ఆదివాసీ గ్రామాలనుండి ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.



**ఆరిక సూర్యనారాయణ**

**విజయనగరం జిల్లా ఏజన్సీ ప్రాంతాలలోగల ఆదివాసీ యువతీ యువకులు శ్రీకాకుళంలో చదువుకోవడానికి వెళుతుంటారు. ఈ బస్సు రావడంవలన ఈ ఆదివాసీ గ్రామాలకు చాలా ఉపయోగపడుతున్నప్పటికీ బస్సు నిలిపి వేయడం జరిగింది.**

**రాష్ట్రప్రభుత్వం ప్రస్తుతం 7 జిల్లాల్లో గల వివిధ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ, విజయనగరంజిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకపోవడం అన్యాయమని, ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పరిశీలన చేసి గుమ్మలక్ష్మీపురం మండలంతోపాటు, కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, సాలూరు, పాచిపెంట తదితర సబ్‌ప్లాన్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, ఆదివాసీ రైతులను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరడమైనది.**




## అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2012 సవరణలు

అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలు, ఇతర సాంప్రదాయక అటవీ నివాసుల అటవీ హక్కులు ఏవైతే రికార్డు కాలేదో, అట్టి హక్కులను గుర్తించడానికీ, వాటిని దాఖలు పరిచేందుకూ వీలు కల్పించే విధి విధానాలను, అవసరమైన సాక్ష్యాలను నిర్ణయించడానికి ఉద్దేశించిందే షెడ్యూల్డ్ ట్రైబ్స్, ఇతర సాంప్రదాయక అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006.

షెడ్యూల్డ్ తెగలు, ఇతర సాంప్రదాయిక అటవీ నివాసుల అటవీ హక్కులు – వారికి జీవనాధారాన్ని, ఆహార భద్రతనూ కల్పిస్తూనే, జీవవైవిధ్యాన్ని సుస్థిరంగా వినియోగిస్తూ, పరిరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం ద్వారా అటవీ పరిరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి బాధ్యతలు, అధికారాలతో కూడుకున్నవై ఉంటాయి.

ఈ చట్టం వ్యక్తిగతమైన, సామాజికమైన మరియు కమ్యూనిటి వనరులపై హక్కులు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర సాంప్రదాయిక అటవీ నివాసులకు హక్కు కల్పిస్తుంది.

ఈ చట్టం ప్రకారం అటవీ ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలు డిశంబరు 13, 2005 కంటే ముందునుండి అటవీ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడ ఉన్న అటవీ మరియు అటవీ భూముల మీద జీవనం కోసం ఆధారపడేవాళ్ళకు ఈ చట్టం హక్కు కల్పిస్తుంది. అదే విధంగా సాంప్రదాయక అటవీ నివాసి అనగా, ఏ వ్యక్తి అయిన లేక సమూహమైనా డిశంబరు 13, 2005 కన్నా ముందు కనీసం మూడు తరాలు లేక 75 సంవత్సరములు ముందు నుండి అక్కడ ఉన్న అటవీ మరియు అటవీ భూమిపైన ఆధారపడి జీవనం సాగిస్తున్నట్టు ఋజువు చేసుకొనవలెను.

**ఈ చట్టం ప్రకారం అటవీ ప్రాంతంలో నివసిస్తున్న షెడ్యూల్డ్ తెగలు డిశంబరు 13, 2005 కంటే ముందునుండి అటవీ ప్రాంతంలో నివసిస్తూ, అక్కడ ఉన్న అటవీ మరియు అటవీ భూముల మీద జీవనం కోసం ఆధారపడేవాళ్ళకు ఈ చట్టం హక్కు కల్పిస్తుంది. అదే విధంగా సాంప్రదాయక అటవీ నివాసి అనగా, ఏ వ్యక్తి అయిన లేక సమూహమైనా డిశంబరు 13, 2005 కన్నా ముందు కనీసం మూడు తరాలు లేక 75 సంవత్సరములు ముందు నుండి అక్కడ ఉన్న అటవీ మరియు అటవీ భూమిపైన ఆధారపడి జీవనం సాగిస్తున్నట్టు ఋజువు చేసుకొనవలెను.**

అటవీ భూమిని ఆక్రమించుకొన్న ఏ వ్యక్తికి గాని, కుటుంబానికి గాని, కమ్యూనిటీకి గాని ఈ చట్టం క్రింద గరిష్టంగా 10 ఎకరముల వరకు భూమిపై హక్కు కల్పిస్తారు. అటవీ భూమిని డిశంబరు 13, 2005 కంటే ముందు నుండి ఉపయోగిస్తున్నట్లు నిబంధనల ప్రకారం ఆధారం చూపవలెను.

ఈ చట్టం ద్వారా ఉపయోగిస్తున్న అటవీ భూమి క్రింద వచ్చిన హక్కులు కేవలం వారసత్వం ప్రకారం వారసులకు బదిలీ చేయవచ్చు, అంతేగాని ఇతరులకు అమ్ముకోవడానికి, బదిలీ చేయడానికి అవకాశంలేదు. ఒకవేళ నేరుగా వారసులు లేనిచో ఈ వారసత్వం దగ్గర

**ఒక చేత్తో పట్టుకొని, ఒక చేత్తో పెట్టుకొనేది? (అద్దం, బొట్టు)**

బంధువులకు చెందుతుంది. ఈ భూమిపై హక్కు భార్యా భర్తలు పేరుమీద కలిపి రిజిస్టరు చేయబడును. ఒకవేళ ఏ కుటుంబంలోనైనా ఒకరే ఇంటి పెద్దగా ఉన్నచో, వారిపేరు పైన హక్కు రిజిస్టర్ చేయబడును.

**ఈ చట్టంక్రింద వచ్చే వ్యకిగత లేక, సామాజిక మరియు అటవీ వనరులపై హక్కులు గాని ఈ క్రింది విధంగా ఉండవచ్చు.**

1. అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గ్రామం మరియు జీవనాధారం కోసం సాగుచేస్తున్న భూమిపై హక్కు

2. అటవీ ప్రాంతం నుండి సాంప్రదాయంగా సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులపై హక్కు

**గ్రామసభ ద్వారా క్లైయిములు సమర్పించు మరియు వెరిఫికేషన్ పద్ధతి**

క్లెయిమ్‌లు స్వీకరిస్తూ గ్రామ సభ పంచాయతీలో ఒక ప్రకటన విడుదల చేస్తుంది మరియు గ్రామ సభ ఎంపిక చేసిన అటవీ హక్కుల కమిటీకి క్లెయిమ్‌లు స్వీకరించడానికి అధికారం కల్పిస్తుంది.

అటవీ భూమిని సాగు చేస్తున్న గ్రామస్తులు వ్యక్తిగతంగా క్లెయిమ్ సమర్పించుకోవలెను. ఒకవేళ సామాజిక వసతులపై హక్కు కావలసినచో అట్టి క్లెయిమ్ కూడా సమర్పించుకోవచ్చు.

వ్యక్తిగత క్లెయిమ్‌లు అనుబంధం –I, A ఫారంలో సమర్పించుకోవలెను. సామాజిక హక్కుల కోసం అనుబంధం – I, B ఫారంలో మరియు అటవీ వనరులపై హక్కుల కొరకు C ఫారంలో సమర్పించవలెను.

గ్రామ సభ క్లైయిమ్‌లను ఆహ్వానిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్ తేది నుండి మూడు నెలల లోపు రెండు ఆధారాలు చూపిస్తూ క్లెయిమ్‌లు సమర్పించవలెను. ఒకవేళ గ్రామసభకు అవసరం అనిపించినచో క్లెయిమ్ స్వీకరించు సమయాన్ని కారణాలు చూపిస్తూ పొడిగించవచ్చు.

సామాజిక హక్కులపై వచ్చిన క్లెయిమ్‌లు నిర్ణయించడానికి ఒక తేదీని నిర్ణయించి పూర్తి చేయవలెను. ఒకవేళ సామాజిక హక్కులపై ప్రక్కనున్న గ్రామ పంచాయితీలకు సంబంధం ఉన్నచో వారికి మరియు సబ్ డివిజనల్ లెవెల్ కమిటీకి ఆ తేదీ గురించి తెలియజేయవలెను.

గ్రామ సభ ద్వారా అధికారం పొందిన అటవీ హక్కుల కమిటీ క్లెయిమ్‌లను ఆధారాలతో స్వీకరించి రసీదు ఇస్తుంది. మరియు వచ్చిన క్లెయిమ్‌లను రికార్డుచేసి, మ్యాప్‌లను తయారుచేసి, పరిశీలన చేసి క్లెయిమ్‌పై కమిటీ తాను నిర్ధారించిన అంశాలను గ్రామసభ ముందు ఉంచుతుంది. ఒకవేళ అటవీ హక్కుల కమిటీ సభ్యుడు, వ్యక్తిగత క్లెయిమ్‌దారు అయినచో, కమిటీ ఎప్పుడైతే ఆ క్లెయిమ్ ఎంక్వైరీ చేస్తుందో, కమిటీకి తెలియపరిచి ఆ ఎంక్వైరీలో అతను పాల్గొనకూడదు. అటవీ హక్కుల కమిటీ నిర్ధారించిన వియాలను గ్రామసభ పరిశీలించి తీర్మానాలు చేసి సబ్ డివిజనల్ లెవెల్ కమిటీకి సమర్పిస్తుంది.

ఒకవేళ గ్రామ సభ తీర్మానంలో ఎవరైనా అసంతృప్తి చెందిన యెడల సబ్ డివిజనల్ లెవెల్ కమిటీ పరిశీలించి, రికార్డు ఆఫ్ ఫారెస్టు రైట్స్ తయారుచేసి జిల్లా స్థాయి కమిటీకి పంపుతుంది. ఎవరైనా సబ్ డివిజనల్ లెవెల్ కమిటీ నిర్ణయంతో అసంతృప్తి చెందిన యెడల 60 రోజులలోగా జిల్లా స్థాయి కమిటీ ముందు ధరఖాస్తు పెట్టుకోవచ్చును.

జిల్లా స్థాయి కమిటీ రికార్డు ఆఫ్ ఫారెస్టు రైట్స్‌పై తీసుకున్న నిర్ణయం తుది నిర్ణయంగా భావించబడును.



క్లెయిమ్‌దారులు (హక్కుదారులు) క్లెయిమ్‌తో పాటు ఈ క్రింద చూపబడిన ఆధారాలతో ఏవైనా రెండు ఆధారాలను సమర్పించవలెను.

**ఈ చట్టంక్రింద వచ్చే వ్యకిగత లేక, సామాజిక మరియు అటవీ వనరులపై హక్కులు గాని ఈ క్రింది విధంగా ఉండవచ్చు. 1. అటవీ ప్రాంతంలో నివసిస్తున్న గ్రామం మరియు జీవనాధారం కోసం సాగుచేస్తున్న భూమిపై హక్కు 2. అటవీ ప్రాంతం నుండి సాంప్రదాయంగా సేకరిస్తున్న అటవీ ఉత్పత్తులపై హక్కు**

**గ్రామ సభ ద్వారా అధికారం పొందిన అటవీ హక్కుల కమిటీ క్లెయిమ్‌లను ఆధారాలతో స్వీకరించి రసీదు ఇస్తుంది. మరియు వచ్చిన క్లెయిమ్‌లను రికార్డుచేసి, మ్యాప్‌లను తయారుచేసి, పరిశీలన చేసి క్లెయిమ్‌పై కమిటీ తాను నిర్ధారించిన అంశాలను గ్రామసభ ముందు ఉంచుతుంది. ఒకవేళ అటవీ హక్కుల కమిటీ సభ్యుడు, వ్యక్తిగత క్లెయిమ్‌దారు అయినచో, కమిటీ ఎప్పుడైతే ఆ క్లెయిమ్ ఎంక్వైరీ చేస్తుందో, కమిటీకి తెలియపరిచి ఆ ఎంక్వైరీలో అతను పాల్గొనకూడదు.**

క్లెయిమ్‌దారులు (హక్కుదారులు) క్లెయిమ్‌తో పాటు ఈ క్రింద చూపబడిన ఆధారాలతో ఏవైనా రెండు ఆధారాలను సమర్పించవలెను.
**1. పబ్లిక్ డాక్యుమెంట్స్, ప్రభుత్వ రికార్డులు అయిన, గజిట్‌లు, సెన్సస్, సర్వే మరియు సెటిల్‌మెంట్ రిపోర్టు, మ్యాప్స్, శాటిలైట్ పోటోస్, అటవీ ప్రాంతంలో అభివృద్ధి కోసం చేసిన ప్లానులు, అటవీ శాఖ ఎంక్వైరీ రిపోర్టులు, ఇతర అటవీశాఖ రికార్డులు, పట్టాలు, లీజులు, ప్రభుత్వంచే నియమింపబడిన కమిటీ రిపోర్టులు, ప్రభుత్వ ఆర్డర్లు, ప్రకటనలు, సర్క్యులర్లు, తీర్మానాలు.**

**ఇంతకు ముందు లాండ్ రికార్డులో నమోదు చేసుకున్న తమ పూర్వీకులు లేక ఇంతకు ముందు ఆ గ్రామములో నివసిస్తున్నట్లు ఉన్న పూర్వీకుల ద్వారా వారసత్వం ఋజువు చేసినచో అటువంటి ఋజువులు. గ్రామ పెద్దల వ్రాత పూర్వత స్టేట్‌మెంట్‌లు (క్లెయిమ్ దారు అయి ఉండకూడదు)**

1. పబ్లిక్ డాక్యుమెంట్స్, ప్రభుత్వ రికార్డులు అయిన, గజిట్‌లు, సెన్సస్, సర్వే మరియు సెటిల్‌మెంట్ రిపోర్టు, మ్యాప్స్, శాటిలైట్ పోటోస్, అటవీ ప్రాంతంలో అభివృద్ధి కోసం చేసిన ప్లానులు, అటవీ శాఖ ఎంక్వైరీ రిపోర్టులు, ఇతర అటవీశాఖ రికార్డులు, పట్టాలు, లీజులు, ప్రభుత్వంచే నియమింపబడిన కమిటీ రిపోర్టులు, ప్రభుత్వ ఆర్డర్లు, ప్రకటనలు, సర్క్యులర్లు, తీర్మానాలు.
2. ప్రభుత్వంచే జారీచేయబడ్డ ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, పాస్‌పోర్టు, ఇంటిపన్ను రసీదు, నివాస ధృవపత్రం.
3. ఇల్లులు, పాకలు, భూమి అభివృద్ధి కోసం చేసిన పనులు అనగా చదును చేయడం, గట్లు, కుంటలు, చెక్‌డ్యాములు కూడా ఆధారాలుగా చూపించవచ్చు.
4. న్యాయవ్యవస్థ (కోర్టులు) ద్వారా ఇవ్వబడిన ఆర్డర్లు, జడ్జిమెంట్‌లు మరియు ఇతర రికార్డులు.
5. ప్రసిద్ధి చెందిన సంస్థలు అనగా ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా మొదలగు వాటి ద్వారా చేయబడిన పరిశోధన నివేదికలు, అటవీ భూమిని అనుభవిస్తున్నట్లు డాక్యుమెంట్ చేయబడిన ఆచారాలు.
6. మ్యాప్‌లు, రికార్డు ఆఫ్ రైట్స్ మరియు ఇంతకు ముందు రాజుల సంస్థానాలు గాని జమిందారులు గానీ రికార్డుద్వారా ఇచ్చిన హక్కు భుక్తములు, మినహాయింపులు మొదలగునవి.
7. సామాజికమైన సాంప్రదాయక కట్టడాలు అనగా నూతులు, స్మశానవాటికలు, గుడులు, ఏవైతే ఆ గ్రామ ప్రాధాన్యతను ధృవీకరిస్తాయో, అవి.
8. ఇంతకు ముందు లాండ్ రికార్డులో నమోదు చేసుకున్న తమ పూర్వీకులు లేక ఇంతకు ముందు ఆ గ్రామములో నివసిస్తున్నట్లు ఉన్న పూర్వీకుల ద్వారా వారసత్వం ఋజువు చేసినచో అటువంటి ఋజువులు.
9. గ్రామ పెద్దల వ్రాత పూర్వత స్టేట్‌మెంట్‌లు (క్లెయిమ్ దారు అయి ఉండకూడదు)
10. సామాజిక హక్కుల కోసం ఈ క్రింది ఆధారాలు చూపవచ్చును.

ఎ. జమిందారీ తరహా సామాజిక హక్కు.

బి. సాంప్రదాయంగా వాడుతున్న పచ్చిక బయళ్ళు, చిన్నతరహా అటవీ ఉత్పత్తులు సేకరిస్తున్న ప్రదేశాలు, చేపల కుంటులు, సాగునీటి చెరువులు, గ్రామస్తులు మరియు పశువులకు వాడుకొనే నీటికుంటలు, వనమూలికలు సేకరించే ప్రదేశాలు.

సి. గ్రామస్తులు నిర్మించిన కట్టడాలు అనగా స్మశానాలు, కుంటలు, తోటలు, పూజింపబడే వృక్షములు మొదలగునవి ఆధారాలుగా చూపించవచ్చు.

డ. కమ్యూనిటి వనరులపై హక్కుకు సంబంధించి ఆ గ్రామసభ అనుభవములో ఉన్న అటవీ వనరులపై హక్కులు మరియు ఆ వనరుల అభివృద్ధి చేసుకొనుటకు ప్రణాళిక సమర్పించవచ్చును.



కరపత్రం – **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ**
(ఐ.టి.డి.ఎ. సీతంపేట) శ్రీకాకుళం జిల్లా

**నక్క పుట్టి నాలుగు వారాలు కాలేదు, ఇంత గాలివాన ఎన్నడూ ఎరుగను అన్నదట!**




## అటవీ హక్కుల చట్టం - 2006పై తరచుగా అడిగే ప్రశ్నలు

**అటవీ హక్కుల చట్టం గురించి గ్రామ పంచాయితి స్థాయిలో గ్రామసభలు ఏర్పాటు చేసుకోవచ్చునా?**

వీలులేదు. ఎఫ్.ఆర్.ఎ. గురించి గ్రామ పంచాయితి స్థాయిలో గ్రామసభలు ఏర్పరచుకునేందుకు అవకాశం లేదు. సాధారణంగా గ్రామపంచాయితి అనేది ఒకటి లేక మరికొన్ని రెవిన్యూ గ్రామాలతో ఏర్పడుతుంది. ఈ చట్టంలోని ఏర్పాటు ప్రకారం గ్రామ సభలు గ్రామస్థాయి / ఆవాసాల స్థాయిలోనే జరుపవలసి ఉంటుంది.

**'షెడ్యూల్డ్ ప్రాంతాలకు విస్తరించిన పంచాయితి రాజ్' పి.యి.ఎస్.ఎ. (పెసా) ప్రాంతాల క్రిందికి రాని ఆవాస, నివాస ప్రాంతాలలో గ్రామసభ సమావేశాలు జరపవచ్చా?**

జరుపవచ్చు. 'పెసా' క్రిందికి రాని ఆవాస ప్రాంతాల్లో గ్రామసభలు జరుపుకొనవచ్చు. "గ్రామసభ", "గ్రామం" ఎఫ్.ఆర్.ఎ. విషయంలో, చట్టంలోని సెక్షన్ 02 (జి), 2(పి) కింద నిర్వచించడం జరిగింది. అటవీ నివాస ప్రాంతంగాని, అటవీ గ్రామంగాని, పాత నివాస ఆవాసాలు గాని, సర్వే జరగని గ్రామంగాని ఇతర గ్రామాలవలెనే గ్రామంగా భావించవలసి ఉంటుంది. ఈ చట్టం ప్రయోజనం కోసం ఇటువంటి ప్రాంతాలు గ్రామంగా గుర్తించని, నమోదుకాని వాటిని 'గ్రామంగా' గుర్తించడం జరిగింది.

**అటవీ హక్కుల కమిటీ :**

సభ్యులు 8-15 (మూడోవంతు సభ్యులు గిరిజనులై ఉండాలి. అలాగే మూడోవంతు సభ్యులు మహిళలు ఉనిడాలి) ఆవాస నివాస ప్రాంతాల్లో గ్రామసభలో సర్పంచ్, పంచాయితి కార్యదర్శి, ఎఫ్.ఆర్.ఓ., వి.ఆర్.ఓ.ల సమక్షంలో ఈ సభ్యుల ఎంపిక జరగాలి. గ్రామసభ సమావేశానికి కనీస సంఖ్య మొత్తం సభ్యుల్లో రెండింటిలో మూడవ వంతుకు తగ్గరాదు.

షెడ్యూల్డ్ జాతులు, షెడ్యూల్ తెగలు (ఎస్.టి.లు) కానివారు కలగలిసిన జనాభా ఉన్నచోట్ల ఎస్.టి., ఆదిమ గిరిజన వర్గాలు (పి.టి.జి.ఎ.లు), వ్యవసాయ సమాజాల యందు తెగల వారి ప్రాతినిధ్యం తగినంతగా ఉండాలి.

**అటవీ హక్కుల కమిటీ పాత్ర :**

క్లెయిము పత్రాలు తయారుచేయడం సంయుక్త పరిశీలనలో భాగం కావటం గ్రామసభ ఆమోదించిన తరువాత ఆయా క్లెయిములు ఎస్.డి.ఎల్.సి.కి సమర్పించాలి.

**జరుపవచ్చు. 'పెసా' క్రిందికి రాని ఆవాస ప్రాంతాల్లో గ్రామసభలు జరుపుకొనవచ్చు. "గ్రామసభ", "గ్రామం" ఎఫ్.ఆర్.ఎ. విషయంలో, చట్టంలోని సెక్షన్ 02 (జి), 2(పి) కింద నిర్వచించడం జరిగింది. అటవీ నివాస ప్రాంతంగాని, అటవీ గ్రామంగాని, పాత నివాస ఆవాసాలు గాని, సర్వే జరగని గ్రామంగాని ఇతర గ్రామాలవలెనే గ్రామంగా భావించవలసి ఉంటుంది. ఈ చట్టం ప్రయోజనం కోసం ఇటువంటి ప్రాంతాలు గ్రామంగా గుర్తించని, నమోదుకాని వాటిని 'గ్రామంగా' గుర్తించడం జరిగింది.**

**సాముదాయక హక్కుల విషయంలో నిరూపణ పత్రాల్లో ఏముండాలి?**

ఇటీవల జరిపిన సవరణల ద్వారా వచ్చిన నిబంధన 12ఎ(11) ప్రత్యేకించి పేర్కొన్న దాని ప్రకారం క్లెయిమునకు అవసరమైన నిరూపణకు ఫలానా పత్రమే ఉండాలని ఎస్.డి.ఎల్.సి./డి.ఎల్.సి. వత్తిడి చేయటానికి లేదు. నిబంధన 13 ప్రకారం మాటద్వారా కాని, భౌతికంగా కాని నిరూపణ ఆమోదయోగ్యం నిబంధన 13లో పేర్కొన్న అధికార పత్రాలు అంటే, నిర్మాణ పథకాలలో, గెజెట్లో, ఫారెస్టు సెటిల్‌మెంట్ నివేదికలో, తదితర రకాల నిరూపణ పత్రాలేమైనా గాని ఆమోదించవచ్చును.

నిబంధన (13), (2) క్రింద సాముదాయిక అటవీ వనరుల హక్కులను, ఇతర అటవీ హక్కులను నిరూపించే పత్రాలను గుర్తించడం జరిగింది. నిజానికి "సాముదాయిక అటవీ వనరులకు" నిరూపణగా ప్రభుత్వ రికార్డులు, లేక అడవులుగా ప్రస్తుత రిజర్వు అడవులను గతంలో వర్గీకరించినవి. అలాగే గోహర్ లేక ఇతర సమిష్టి భూములు, నిస్తార్ అడవులు, గతంలో గాని, ప్రస్తుతం గానీ ఉన్న సాంప్రదాయక వ్యవసాయం వంటి నిరూపణలను చేర్చడం జరిగింది.

**నమోదు చేయడానికి, నిర్ణయించడానికి పద్ధతి :**

క్లెయిమ్‌లను గ్రామసభ ఆహ్వానిస్తుంది. అలాగే క్లెయిములును కనీసం రెండు నిరూపణలు ఉండేట్టు (ఎ.బి.సి) ఫారమ్‌ల కింద ఆమోదించడానికి అటవీ హక్కుల కమిటీలకు అధికారం ఇస్తుంది.

**నిరూపణ పత్రాలు :**

★ ప్రభుత్వ పత్రాలు

★ ప్రభుత్వం ధృవీకరించిన పత్రాలు : ఓటరు కార్డు, రేషన్‌కార్డు మొదలైనవి.

★ సాంప్రదాయక నిర్మాణాలు : బావులు, స్మశాన భూములు మొదలగునవి

★ క్లెయిమ్ కోరుతున్నవారు కాక, పెద్దలు ఇచ్చిన ప్రకటన – రాతలో క్లుప్తంగా

★ నిస్తార హక్కులు

**పరిశీల పద్ధతి :**

ఎఫ్ఆర్‌సి నుంచి సమాచారం రాగానే అటవీశాఖ, రెవిన్యూ శాఖల అధికారులు హాజరు కావలసి ఉంటుంది. వారు ఆయా క్లెయిమ్‌లు, నిరూపణలను పరిశీలించి, నిర్ధారించి ఆయా పత్రాలపై వారి హోదా, తేదీ, ఏవైనా సూచనలతో సహా పేర్కొని సంతకాలు చేయాలి.

క్షేత్ర, ప్రాంత పరిశీలన సమయంలో తమ ప్రతినిధులు హాజరుకాని కారణాలవల్ల ఆయా శాఖలు అభ్యంతరాలు తెలిపిన పక్షంలో ఆయా క్లెయిమ్‌లను పునఃపరిశీలన కోసం గ్రామసభ వద్దనే ఉంచాలి.

పరిశీలన కార్యక్రమం జరిగేటప్పుడు అభ్యంతరాలు వచ్చినా ప్రతినిధులు రాకపోయినా క్షేత్ర పరిశీలనలో గ్రామసభదే తుది నిర్ణయం అవుతుంది.

**ఎఫ్.ఆర్.ఎ. కింద హక్కుల గుర్తింపు జరిగాక అటవీహక్కుదార్లు అటవీ భూముల అభివృద్ధికి, సాముదాయక అటవీవనరులు పెంపొందించటానికి**



**ఇటీవల జరిపిన సవరణల ద్వారా వచ్చిన నిబంధన 12ఎ(11) ప్రత్యేకించి పేర్కొన్న దాని ప్రకారం క్లెయిమునకు అవసరమైన నిరూపణకు ఫలానా పత్రమే ఉండాలని ఎస్.డి.ఎల్.సి./డి.ఎల్.సి. వత్తిడి చేయటానికి లేదు. నిబంధన 13 ప్రకారం మాటద్వారా కాని, భౌతికంగా కాని నిరూపణ ఆమోదయోగ్యం నిబంధన 13లో పేర్కొన్న అధికార పత్రాలు అంటే, నిర్మాణ పథకాలలో, గెజెట్లో, ఫారెస్టు సెటిల్‌మెంట్ నివేదికలో, తదితర రకాల నిరూపణ పత్రాలేమైనా గాని ఆమోదించవచ్చును.**

**క్షేత్ర, ప్రాంత పరిశీలన సమయంలో తమ ప్రతినిధులు హాజరుకాని కారణాలవల్ల ఆయా శాఖలు అభ్యంతరాలు తెలిపిన పక్షంలో ఆయా క్లెయిమ్‌లను పునఃపరిశీలన కోసం గ్రామసభ వద్దనే ఉంచాలి. పరిశీలన కార్యక్రమం జరిగేటప్పుడు అభ్యంతరాలు వచ్చినా ప్రతినిధులు రాకపోయినా క్షేత్ర పరిశీలనలో గ్రామసభదే తుది నిర్ణయం అవుతుంది.**

**కంచెలో కర్రావు ఈనింది? (తేనెపట్టు)**

**సహాయ సహకారాలు పొందే వీలుందా?**

సవరింపులు జరిగిన నిబంధనలు క్లెయిమ్‌ల తరువాతి దశలో అటవీ హక్కుదార్లకు సహాయం అందజేసే వీలు కల్పించాయి. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ముఖ్యంగా గిరిజన, సామాజిక, సంక్షేమ, పర్యావరణ, అటవీ, రెవిన్యూ గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ తదితర సంబంధిత శాఖలు భూమి అభివృద్ధి, ఉత్పాదకత, కనీస సదుపాయాలు, తదితర జీవనావకాశాలకు ప్రస్తుత ప్రభుత్వ పథకాల కింద చట్ట ప్రకారం గుర్తింపు పొందిన హక్కులు గల కమ్యూనిటీలకు క్లెయిముగల వారికీ సహాయం అందించవలసి ఉంటుంది.

**జెఎఫ్ఎం ప్రాంతాలను సాముదాయిక అటవీ వనరుల హక్కులకు నేరుగా మార్చవచ్చునా?**

చట్టంలోని నిబంధనల ప్రకారం జె.ఎఫ్.ఎం. ప్రాంతాలను సిఎఫ్ఆర్ ప్రాంతాలకు నేరుగా మార్చడానికి అధికారం, హక్కులు లేవు. అలా ఉద్దేశించడం జరగలేదు. జె.ఎఫ్.ఎం. నియమ నిర్మాణాలు సాముదాయిక అటవీవనరుల కింద ఉండే హక్కులకు భిన్నమైనవి. ఐతే, ఎక్కడ జె.ఎఫ్.ఎం. ప్రాంతాలు సి.ఎఫ్.ఆర్. సరిహద్దులకు సమానంగా ఉంటాయో అక్కడ గ్రామసభ డిఎల్‌సి తుది ఆమోదం మేరకు ఆయా సాముదాయిక అటవీ వనరుల హక్కులు పొందేందుకు దరఖాస్తు చేసుకొనవచ్చును.

**జాతీయ ఉద్యానవనాలు, సంరక్షణ ప్రాంతాల్లో ఎఫ్.ఆర్.ఎ. వర్తిస్తుందా? వన్య జీవాలతో ఇప్పటికీ ఆరోగ్య వంతంగా మిగిలివున్న అడవులకు ఇది మరింత ప్రమాదకారి కాదా?**

జాతీయ ఉద్యానవనాలు, సంరక్షణ ప్రాంతాలకు ఎఫ్ఆర్ఎ వర్తిస్తుంది. జాతీయ ఉద్యానవనాల్లో, సంరక్షణ ప్రాంతాల్లోనూ అర్హత గల వ్యక్తులు ముందు నుంచే అనుభవిస్తున్న గతంలోని హక్కులను మాత్రమే ఎఫ్ఆర్ఎ గుర్తిస్తుంది. అందువలన జాతీయ ఉద్యానవనాలు, సంరక్షిత ప్రాంతాలకు అటువంటి భూములపై శాశ్వత నిర్మాణ, నివాసాలు ఏర్పరచుకుంటే తప్పా ముప్పు కలిగించే నష్టం ఏదీ కొత్తగా ఏర్పడకబోవటం లేదు.

ఇకపై హక్కులవల్ల వన్యజీవులకు గట్టి ముప్పు ఏర్పడే పక్షంలో వన్యజీవులకు హాని కలగని వన్యప్రాణి రక్షణ ప్రాంతాలను ప్రత్యేకంగా ఏర్పరుస్తుంది. ఇందుకుగాను ఎఫ్.ఆర్.ఎ. కింద గుర్తింపు పూర్తయ్యాకే ఒక ప్రజాస్వామిక, పారదర్శక సంవిధానం ద్వారా అటువంటి ఏర్పాటు జరుగుతుంది.

**సెక్షన్ 3 (1) (సి) - ఎఫ్.ఆర్.ఎ. అడవుల్లో నివాసం ఉండే ఎస్‌టీలు ఇతర సాంప్రదాయిక అటవీ తెగలకు చిన్న తరహా అటవీ ఉత్పత్తులు పొందే యాజమాన్య హక్కులు కల్పిస్తుంది. ఐతే రాష్ట్ర అటవీ చట్టాల క్రింద జాతీయ అటవీ సంపదగా పేర్కొన్న విస్తరి / బీడి ఆకు, వెదురులపై యాజమాన్య హక్కులను ఎఫ్.ఆర్.ఎ.లో ఏర్పరచవచ్చునా?**

చేయవచ్చు. ఆయా హక్కులపై క్లెయిమ్‌లు వచ్చినపుడు ఆ మేరకు అటవీ వాసులైన ఎస్.టీ.,తదితర అటవీ గిరిజనులకు వెదురు తదితర ఉత్పత్తులతో సహా అన్ని రకాల చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులను గుర్తించడం జరిగింది.

ఎఫ్.ఆర్.ఎ.లోని సెక్షన్2(ఇ) 2/2, “చిన్న తరహా అటవీ ఉత్పత్తులు” అన్న పదాన్ని వెదురులతో సహా అని స్పష్టంగా నిర్వచిస్తున్నది.

**గ్రామసభలు చిన్నతరహా అటవీ ఉత్పత్తుల రవాణాను అనుమతించవచ్చునా? అప్పుడు ప్రస్తుత రవాణా నిబంధనలు ఏమవుతాయి?**



ఎఫ్.ఆర్.ఎ. కింద గుర్తించిన హక్కుల ప్రకారం చిన్నతరహా అటవీ ఉత్పత్తుల రవాణా నియంత్రణ, అనుమతులకు గాను గ్రామసభలకు అధికారం

**చట్టంలోని నిబంధనల ప్రకారం జె.ఎఫ్.ఎం. ప్రాంతాలను సిఎఫ్ఆర్ ప్రాంతాలకు నేరుగా మార్చడానికి అధికారం, హక్కులు లేవు. అలా ఉద్దేశించడం జరగలేదు. జె.ఎఫ్.ఎం. నియమ నిర్మాణాలు సాముదాయిక అటవీవనరుల కింద ఉండే హక్కులకు భిన్నమైనవి. ఐతే, ఎక్కడ జె.ఎఫ్.ఎం. ప్రాంతాలు సి.ఎఫ్.ఆర్. సరిహద్దులకు సమానంగా ఉంటాయో అక్కడ గ్రామసభ డిఎల్‌సి తుది ఆమోదం మేరకు ఆయా సాముదాయిక అటవీ వనరుల హక్కులు పొందేందుకు దరఖాస్తు చేసుకొనవచ్చును.**

**ఆయా హక్కులపై క్లెయిమ్‌లు వచ్చినపుడు ఆ మేరకు అటవీ వాసులైన ఎస్.టీ., తదితర అటవీ గిరిజనులకు వెదురు తదితర ఉత్పత్తులతో సహా అన్ని రకాల చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులను గుర్తించడం జరిగింది. ఎఫ్.ఆర్.ఎ.లోని సెక్షన్2(ఇ) 2/2, “చిన్న తరహా అటవీ ఉత్పత్తులు” అన్న పదాన్ని వెదురులతో సహా అని స్పష్టంగా నిర్వచిస్తున్నది.**

ఉన్నది. 6.9.2012న ప్రకటించిన అటవీహక్కుల సవరణ, 2012 ప్రకారం గ్రామసభ నిబంధన 4(1) (ఇ) ఏర్పరచిన కమిటీ, లేదా గ్రామసభ ధృవీకరించిన వ్యక్తిగానీ చిన్నతరహా అటవీ ఉత్పత్తుల రవాణాకు అనుమతించవచ్చును. అలాగే ఈ నిబంధనలు రవాణా అనుమతికి సంబంధించి కమిటీ తీసుకున్న అన్ని నిర్ణయాలను గ్రామసభ ఆమోదించే విధంగా ఏర్పరచాయి.

ఎఫ్.ఆర్.ఎ. ఏర్పరచిన సంబంధిత కమిటీ తీసుకున్న అన్ని నిర్ణయాలను ఆమోదించే విధంగా ఏర్పరచాయి. ఎఫ్.ఆర్.ఎ. ఏర్పరచిన హక్కుదార్లకు చిన్నతరహా అటవీ ఉత్పత్తుల రవాణాకు సంబంధించి ప్రస్తుత పద్ధతులను, నియమాలను రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు సవరించుకొనవలసి ఉంటుంది.

**గ్రామసభ రవాణా అనుమతులను ఇస్తూ పోతే అవి చిన్నతరహా అటవీ ఉత్పత్తులను విపరీతంగా తరలిస్తున్నట్టు కాదా?**

కాదు. చిన్న తరహా అటవీ ఉత్పత్తుల రవాణాను గ్రామసభలు అనుమతించడం వల్ల అధిక వినియోగ ప్రమాదంతో సంబంధం లేదు. అటువంటి ఉత్పత్తుల విపరీత వాడకం, తరలింపు జరగనీయకుండా చట్టం తగిన జాగ్రత్తలు వహిస్తున్నది. ఉదాహరణకు, నిబంధన 4(1) (ఇ) (ఎఫ్.ఆర్. నిబంధనలు) 2008 ప్రకారం చట్టంలోని సెక్షన్ 5 కల్పించిన సదుపాయాలను వినియోగించే బాధ్యత గ్రామసభ ఏర్పరచే కమిటీపై ఉంటుంది.

6.9.2012న ప్రకటించిన అటవీహక్కుల సవరణ నిబంధనల ప్రకారం పేర్కొన్న కమిటీ అడవులపై ఆధారపడిన జాతులు, సంప్రదాయంగా అడవుల్లో ఉంటున్న తదితర జాతుల ప్రయోజనం కోసం సుస్థిర, సమాన నిర్వహణకుగాను సాముదాయక అటవీ వనరుల సంరక్షణ నిర్వహణ పథకం తయారుచేయవలసి ఉంటుంది. ఇటువంటి పథకాన్ని అటవీశాఖ రూపొందించిన నిర్వహణ పథకాలు, సూక్ష్మ ప్రణాళికలతో సంధానించి, కమిటీ అవసరమని భావించిన మార్పులను చేర్చుకొనడం జరుగుతుంది. ఈ కమిటీ నియంత్రణ నిర్వహణలు గ్రామసభలవి. కనుక గ్రామసభ సంరక్షణ నిర్వహణ పథకంలో నిర్ధారణ జరిగి, తగిన అంచనాలు గల కమిటీ రవాణా అనుమతులను ఇచ్చే విధంగా చూడవలసి ఉంటుంది. అటువంటి అనుమతులు చిన్నతరహా అటవీ ఉత్పత్తులను అధికంగా తరలించే పరిస్థితికి దారి తీయకుండానూ చూడవలసి ఉంటుంది.

గ్రామసభ అటవీ సంరక్షణ నిర్వహణ పథకాలను మార్చుకుని, చిన్నతరహా అటవీ ఉత్పత్తుల దుర్వినియోగానికి దారితీయకుండా అవసరమనుకుంటే వాటి సేకరణ, వినియోగాలపై పరిమితులు విధించవచ్చు. అడవులు, వన్యప్రాణులు, జీవవైద్యం వంటి వాటికి దెబ్బతగలవచ్చునని కొన్న ఏ చర్యనైనా ఆపడానికి చట్టం గ్రామసభకు తగిన హక్కుదారునిగా అధికారం కల్పిస్తుంది.

**ఎఫ్.ఆర్.ఎ.లోని బలహీన గిరిజన వర్గాల నివాస హక్కులలో రెవిన్యూ భూములు కూడా చేర్చవచ్చునా?**

సాధారణంగా వీలుకాదు. రెవిన్యూ శాఖ అజమాయిషీలోని భూములపై చట్టం కింద అటవీ భూముల నిర్వచనం పరిధిలో అడవులు ఉన్నా, రికార్డు అయిన అడవులున్నా, అవి బలహీన, గిరిజన వర్గాల (పి.టి.జి.ల) ఆవాసాలలోకి విస్తరిస్తే తప్పా అలాగే పిటిజిల నివాస ప్రాంతం (లేక అందులోభాగం) అటవీభూముల నిర్వచనం పరిధిలోకి రాని పక్షంలో అటువంటి నివాస హక్కులను ఎఫ్.ఆర్.వి.



**6.9.2012న ప్రకటించిన అటవీహక్కుల సవరణ నిబంధనల ప్రకారం పేర్కొన్న కమిటీ అడవులపై ఆధారపడిన జాతులు, సంప్రదాయంగా అడవుల్లో ఉంటున్న తదితర జాతుల ప్రయోజనం కోసం సుస్థిర, సమాన నిర్వహణకుగాను సాముదాయక అటవీ వనరుల సంరక్షణ నిర్వహణ పథకం తయారుచేయవలసి ఉంటుంది.**

**రెవిన్యూ శాఖ అజమాయిషీలోని భూములపై చట్టం కింద అటవీ భూముల నిర్వచనం పరిధిలో అడవులు ఉన్నా, రికార్డు అయిన అడవులున్నా, అవి బలహీన, గిరిజన వర్గాల (పి.టి.జి.ల) ఆవాసాలలోకి విస్తరిస్తే తప్పా అలాగే పిటిజిల నివాస ప్రాంతం (లేక అందులోభాగం) అటవీభూముల నిర్వచనం పరిధిలోకి రాని పక్షంలో అటువంటి నివాస హక్కులను ఎఫ్.ఆర్.వి. కింద గుర్తించటానికి లేదు.**

**'నీ పప్పూ, నా పొట్టూ కలిపి ఊదుకు తిందాం" అన్నట్లు**

కింద గుర్తించటానికి లేదు. కానీ పి.టి.జీ.ల నివాస హక్కులను రక్షించేందుకు రాష్ట్రం కోరితే, సంబంధిత రాష్ట్ర రెవిన్యూ చట్టాల కింద గుర్తించే వీలుంది.

**ఎఫ్.ఆర్.ఎ. కింద అటవీహక్కుల గుర్తింపునకు 2005 డిసెంబర్13 నాటికి ముందు మూడు తరాల (75 సంవత్సరాలు) పాటు అటవీ భూముల్లో ఉంటున్నట్టు నిరూపణ లేని ఎఫ్.డి.లకు అర్హత ఉంటుందా?**

చట్టం కింద ఓ.టి.ఎఫ్.డి.లుగా అర్హులయ్యేందుకు 2005 డిసెంబరు 13 నాటికి ముందు మూడు తరాల (75 సంవత్సరాలు) అటవీభూములు ఆక్రమించడాన్ని చట్టం ఊహించదు. చట్టంలోని సెక్షన్ 4(3) ప్రకారం 2005, డిసెంబర్ 13కి ముందు అటవీభూమి నివాస వినియోగంలో ఉండాలి. చట్టం అటవీహక్కుల గుర్తింపు కోసం అటవీభూమి నివాస వినియోగంలో ఉండాలన్నది స్పష్టంగా చెబుతోంది. ఈ నిబంధన అటవీ నివాసాలను, ఒ.టి.ఎఫ్.లను విడదీసి తేడా చూడడం లేదు. ఒ.టి.ఎఫ్.డి.గా గుర్తించబడటానికి, ఎఫ్.ఆర్.ఎ. కింద హక్కుల గుర్తింపు అర్హత కోసం మూడు నిబంధనలున్నాయి.

1. 13.12.2005 నాటికి ముందు మూడుతరాలు (75 సంవత్సరాలు) అడవిలోకాని, అటవీ భూముల్లో గాని ప్రధానంగా ఉండాలి.
2. ధృవీకరించిన జీవనావసరాలకు ఆయా అటవీభూములు లేదా అడవిపై ఆధారపడి ఉండాలి.
3. 18.12.2005 నాటికి ముందు అటవీ భూములను వినియోగిస్తూ ఉండాలి.


ఎఫ్.ఆర్.ఎ. కింద హక్కుల గుర్తింపు అర్హత కోసం మూడు నిబంధనలున్నాయి.

**1. 13.12.2005 నాటికి ముందు మూడుతరాలు (75 సంవత్సరాలు) అడవిలోకాని, అటవీ భూముల్లో గాని ప్రధానంగా ఉండాలి.**
**2. ధృవీకరించిన జీవనావసరాలకు ఆయా అటవీభూములు లేదా అడవిపై ఆధారపడి ఉండాలి.**
**3. 18.12.2005 నాటికి ముందు అటవీ భూములను వినియోగిస్తూ ఉండాలి.**


ప్రధానంగా అడవుల్లో ఉండటం అంటే ఆక్రమించడం అని కాదు. 75 సంవత్సరాలుగా గ్రామంలో ఉంటున్నట్లు క్లెయిమ్ ఉంది. అటవీ భూమిపై ఆధారపడుతుండటం ఒ.టి.ఎఫ్.డి. గుర్తింపునకు చాలు, 17.6.2008 తేదీ, లేఖ నెం. 17014/02/2007 పి.సి.అండ్.వి. (Vol. No. VIII) వివరిస్తున్న ప్రకారం "ప్రధానంగా నివసిస్తున్న" అన్నపదం వాడకం గురించి స్పష్టంచేస్తూ, అటువంటి ఎస్టీలు, ఇతర సంప్రదాయక గిరిజన ఆదివాసుల అడవుల లోపల నివశిస్తుండటం అక్కర లేకపోయినా, అడవులపై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నట్లయితే వారిని సెక్షన్ 2 (సి), 2 (ఓ) పేర్కొన్న ఎస్.టి.లు, ఇతర సంప్రదాయక అటవీ గిరిజన ఆదివాసులు అన్న నిర్వచనం కింద గుర్తించబడతారు.

**ఎఫ్.ఆర్.ఎ. కింద పొందిన హక్కులకు న్యాయపరమైన స్థితి ఏమిటి?**

ఎఫ్.ఆర్.ఎ. కింద ఇచ్చిన హక్కు న్యాయపరమైన హక్కు, హక్కుదార్లను గుర్తించి ఇచ్చినా అటవీహక్కులు పద్ధతి ప్రకారం, లాంఛనంగా గుర్తించబడిన హక్కులు ఇవి చట్టం కింద తగిన అధికారి సంతకం చేసిన పత్రం రూపంలో ఉంటుంది. పరిస్థితిని బట్టి ఒక్క వ్యక్తి పేరిటగాని, దంపతులిద్దరి పేరిట గాని నమోదు కాబడుతుంది. చట్టంలోని సెక్షన్ 4 (4) ప్రకారం వారసత్వంగా రావచ్చుగాని విడదీయ రానిది. బదిలీ చేయడానికి వీలులేనిది అయినప్పటికీ చట్టపరిధిలో శక్తిని కలిగి ఉన్నది.

**హక్కుల రికార్డులు ఎక్కడ నిర్వహించాలి? రెవిన్యూ రికార్డుల్లోనా లేక ఫారెస్ట్ రికార్డుల్లోనా?**

హక్కుల రికార్డు నిర్వహించచడం గురించి 2012 సవరణ నిబంధనల్లోని నిబంధన 12ఎ-ది 6.9.12 ప్రకారం హక్కుల గుర్తింపు విధానం పూర్తయ్యి, నిబంధనల కింద హక్కులు విడుదల కాగానే రెవిన్యూ, అటవీశాఖలు ఆయా అటవీభూమి తుది 'మ్యాప్' (పటాన్ని) ను తయారు చేస్తాయి. రెవిన్యూ, ఫారెస్ట్ రికార్డుల్లో




**హక్కుల రికార్డు నిర్వహించచడం గురించి 2012 సవరణ నిబంధనల్లోని నిబంధన 12ఎ-ది 6.9.12 ప్రకారం హక్కుల గుర్తింపు విధానం పూర్తయ్యి, నిబంధనల కింద హక్కులు విడుదల కాగానే రెవిన్యూ, అటవీశాఖలు ఆయా అటవీభూమి తుది 'మ్యాప్' (పటాన్ని) ను తయారు చేస్తాయి. రెవిన్యూ, ఫారెస్ట్ రికార్డుల్లో ఉన్న అటవీ హక్కులను సంబంధిత అధికారులు పొందుపరచాలి.**

ఉన్న అటవీ హక్కులను సంబంధిత అధికారులు పొందుపరచాలి. అది సంబంధిత రాష్ట్ర చట్టాల కింద నిర్దేశించిన కాలపరిమితిలోగాని, మూడు నెలల్లోగాని, వీటిలో ఏది ముందరైతే దాని ప్రకారం నమోదు కావాలి.

ఒకవేళ అటవీభూమి రెవిన్యూశాఖ ఆధిపత్యం పాలనలో ఉంటే అటవీహక్కుల రికార్డు రెవిన్యూశాఖ నిర్వహించవలసి ఉంటుంది. అటవీ భూమి అటవీపాలన నియంత్రణలో ఉన్నట్లయితే అటవీశాఖ ఈ రికార్డులను, విడిగా వ్యక్తులకు ఇచ్చిన భూమి హక్కులనూ నిర్వహించవచ్చు. వీటిని రెవిన్యూ రికార్డుల్లోనూ పొందుపరచవలసి ఉంటుంది. ఆయా రాష్ట్రములు సంబంధిత రికార్డుల్లో హక్కుల రికార్డును ఆయా ప్రాంతాల్లో పరిశీలించి చూడటమేగాక ఫారెస్ట్, రెవిన్యూ రికార్డులతోనూ ఆమోదయోగ్యంగా ఉండేటట్లు చూడాలి? ఉదాహరణకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం హక్కుల రికార్డులో (వారి రెవిన్యూ చట్టం కింద) కేటగిరి (6)గా పేర్కొంటారు. అటవీ హక్కుల నిర్వహణ కోసం కొత్తగా కొంతభాగం చేర్చేందుకు రికార్డును సవరణ చేయడం జరిగింది.

**ఒక గ్రామసభ కన్నా ఎక్కువ గ్రామసభల పరిధిలో ఉండే పరిస్థితిలో పి.టి.జి. గ్రూపులు, ఆవాస హక్కుల క్లెయిములను ఎలా ఏర్పాటు చేసుకోవాలి?**

సెక్షన్ 2(హెచ్) కింద ఆవాస నివాసాల నిర్వచనం, అటువంటి నివాసహక్కులను చట్టంలో సెక్షన్ 8(1)(ఈ) కింద న్యాయపరంగా స్పష్టంగా నిర్వచించడం జరిగింది. నిబంధన 12 (1)(డి) పి.టి.జీ.ల క్లెయిమ్‌లను వారి సముదాయాల వద్ద లేక వారి ప్రతినిధుల సమక్షంలోగాని పరిశీలించి నిర్ధారించవలసి ఉంటుందని అటవీహక్కుల కమిటీకి సూచిస్తున్నది.

ఆయా సాముదాయిక నివాసహక్కులు పి.టి.జీ.ల ఆవాసం, జీవిక, సామాజిక, ఆర్థిక, ధార్మిక, సాంస్కృతిక, తదితర ప్రయోజనాల కోసం సాంప్రదాయికంగా ఉంటున్న ప్రాంతాల సరిహద్దుల మేరకు గుర్తించవచ్చు. కొన్ని సార్లు పి.టి.జీ.లు ఇతర సముదాయాల ప్రజల అటవీ తదితర హక్కులపైకి విస్తరించి ఉండవచ్చు.

6.9.2012న మంత్రిత్వశాఖ ప్రకటించిన మేరకు సవరణ నిబంధనలో ఏర్పాటు ప్రకారం పి.టి.జీ.ల తేడాలను దృష్టిలో ఉంచుకుని ఆయా, ప్రత్యేక పి.టి.జీ.లకు నివాసహక్కులు అందేట్టు డి.ఎల్.సి. చూడవలసి ఉంటుంది. ఇందుకుగానూ ఆయా ప్రత్యేక పి.టి.జీ.ల సంప్రదాయక వ్యవస్థలను సంప్రదించాలి. అలాగే వారి నివాస హక్కుల ధరఖాస్తులను సంబంధిత గ్రామ సభల ముందు గుర్తింపునకు అవసరమైన విధంగా నమోదు చేయవలసి ఉంటుంది.

చట్టంలోని పై విధమైన ఏర్పాట్ల పరంగానూ అటవీహక్కుల నిబంధనల పరంగానూ డిఎల్‌సిలు సానుకూల పాత్ర పోషించవలసి ఉంటుంది. ఆ మేరకు ఆయా పి.టి.జీ.ల సంప్రదాయక వ్యవస్థలను సంప్రదించి వారి హక్కులను గుర్తించే సంవిధానం చేపట్టాలి.

అలాగే సంబంధిత గ్రామసభల ముందు ఆయా నివాస హక్కుల క్లెయిమ్‌ల నమోదు జరిగేలా చూడాలి. పి.టి.జీ.ల క్లెయిమ్‌ల ముందే నమోదు అయిన సందర్భంలో డి.ఎల్.సి. ఆ మేరకు ప్రతి క్లెయిమ్ పేర్కొన్న ప్రాంత 'మ్యాపింగ్' సరిహద్దుల పటం రూపొందించి వారి హక్కులు గుర్తించేలా తగిన చర్యలు చేపట్టాలి.



**సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ** సౌజన్యంతో

**సెక్షన్ 2(హెచ్) కింద ఆవాస నివాసాల నిర్వచనం, అటువంటి నివాసహక్కులను చట్టంలో సెక్షన్ 8(1)(ఈ) కింద న్యాయపరంగా స్పష్టంగా నిర్వచించడం జరిగింది. నిబంధన 12 (1)(డి) పి.టి.జీ.ల క్లెయిమ్‌లను వారి సముదాయాల వద్ద లేక వారి ప్రతినిధుల సమక్షంలోగాని పరిశీలించి నిర్ధారించవలసి ఉంటుందని అటవీహక్కుల కమిటీకి సూచిస్తున్నది.**

**6.9.2012న మంత్రిత్వశాఖ ప్రకటించిన మేరకు సవరణ నిబంధనలో ఏర్పాటు ప్రకారం పి.టి.జీ.ల తేడాలను దృష్టిలో ఉంచుకుని ఆయా, ప్రత్యేక పి.టి.జీ.లకు నివాసహక్కులు అందేట్టు డి.ఎల్.సి. చూడవలసి ఉంటుంది. ఇందుకుగానూ ఆయా ప్రత్యేక పి.టి.జీ.ల సంప్రదాయక వ్యవస్థలను సంప్రదించాలి.**

**గంపెడు తుమ్మలున్న గుబురువనంలో ఒకే దారి? (పాపిడి)**



గిరిజన రోగుల గోడు వినరండీ!

హాస్టళ్లల్లో అయోమయం-ఇంటికెళ్లినా భయం భయం

గిరిజన విద్యార్థులపై 'రాక్ష

'ఆదివాసీ హక్కుల్ని కాలరాసే యత్నాలను ప్రతిఘటిస్తాం'

గిరిజన వ్యతిరేక విధానాలకు నిరసనగా భా

## వార్తలు - విశేషాలు

## రైతు క్లబ్బుల ద్వారా చిరు ధాన్యాల సాగు

ఆర్ట్స్ స్వచ్ఛంధ సంస్థ 'నాబార్డు' సహకారముతో ఈ సంవత్సరం శ్రీకాకుళం జిల్లా సీతంపేట మండలంలోని 16 గ్రామాల్లో రైతు క్లబ్బులను ఏర్పాటు చేసింది. రైతులకు అధునాతన వ్యవసాయ సాంస్కృతిక పరిజ్ఞానం అందించి, పంటల అభివృద్ధికి కృషి చేయడం, ఉత్పత్తి పెంపుదల, విత్తన బ్యాంకులు ఏర్పాటు చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం క్రింద సీతంపేట ఐ.టి.డి.ఎ నుండి ఆదివాసీల సాంప్రదాయ పంటలైన రాగులు, సామలు, గంటెలు, కొర్రలు, జొన్న మొ॥లగు విత్తనములను సేకరించి, రైతు క్లబ్బుల్లోని సభ్యులకు పంచడం జరిగింది. మొత్తం 300 ఎకరములలో ఈ సాంప్రదాయ పంటలను రైతులు సాగుచేసారు. తద్వార వీరందరికి ఈ సంవత్సరము అదనపు ఆదాయం సమకూరింది. గిరిజన ప్రాంతాలలో ఒకప్పుడు ఈ చిరుధాన్యాలను విరివిగా పండించడమే కాకుండా మంచి పోషక విలువలు కలిగిన వీటినే ఆహారంగా తినేవారు. దురదృష్టవశాత్తు ఈ చిరుధాన్యాల వినియోగం రోజు రోజుకీ బాగా తగ్గిపోతుంది. గిరిజనులు పండించే ఈ చిరుధాన్యాలకు మార్కెట్ సౌకర్యం లేనందున కూడా గిరిజన రైతులు వీటిపై శ్రద్ధ చూపించడం లేదు. రైతు క్లబ్బుల ద్వారా ఈ చిరుధాన్యాల వినియోగాన్ని పెంచడం మరియు సాగుపై గిరిజన రైతులను చైతన్య పరచడం మరియు ప్రజలకు వీటిలోని పోషక విలువలపై అవగాహన కల్పించడం ద్వారా వీటి సాగు అభివృద్ధికి సంస్థ కృషి చేస్తుంది.



చిరుధాన్యాలు చూడడానికి చాలా చిన్నవిగా ఉంటాయి కానీ, పోషక విలువలు అందించే విషయంలో మాత్రం చాలా గొప్పవి. మనం రోజూ తినే వరి బియ్యం కన్నా, ఇది అనేక రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసినంత శక్తిని అందిస్తాయి. ఇందులోని పీచు పదార్థాలు, కాల్షియం, ఇనుము, మేగ్నీషియం, విటమినులు వీటిలో చాలా ఎక్కువ. వీటితో కేవలం అన్నం వండుకోవడమే కాకుండా ఎన్నో పిండివంటలు కూడా చేసుకోవచ్చు. ఉదాహరణకు చోళ్ళు లేక రాగులతో అంబలి, రాగి సంగటి, చోడి గంజి, చోడి రొట్లు, పకోడి, అట్లు, బజ్జీలు, జంతికలు, కుడుములు చేసుకోవచ్చు. అలాగే సామలతో పాయసం, ఉప్మా, దోసెలు, కొర్రలతో హల్వా, వడలు, ఉప్మా, దోసెలు, గంటెలతో రొట్లు మొదలైన అనేకరకాల పోషక విలువలు కలిగిన వంటకాలను తయారు చేసుకోవచ్చును.

**శంకరరావు** ఆర్ట్స్ సంస్థ, పెద్దపేట, శ్రీకాకుళం

# డా॥ బి.డి. శర్మ గారికి జోహార్లు



ఆదివాసుల జీవితాలలో సమూల మార్పు కోసం పరితపించిన గొంతు మూగపోయింది. "మావూళ్ళో మారాజ్యం" అన్న నినాదాన్ని దేశవ్యాప్తంగా ఆదివాసీ గుడాలలోకి అడవి మంట లాగా వ్యాప్తి చేసిన డాక్టర్ బి.డి. శర్మగారు 6-12-2015న గ్వాలియర్లో తన 86వ ఏట కన్నుమూశారు. డాక్టర్ బి.డి. శర్మగారికి నివాళులు అర్పించేందుకు 11-12-2015న రంపచోడవరంలో పి.ఎం.ఆర్.సి. హాలులో అతని సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన జీవిత విశేషాలను కొన్నిటిని ప్రస్తుతకరపత్రం ద్వారా సభికులకు వివరించడమైంది.

బి.డి శర్మగా పేరుపొందిన డాక్టర్ బ్రహ్మదేవ్ శర్మ గణితశాస్త్రంలో గొప్ప మేధావి. దానిలో పిహెచ్.డి. చేసిన తరువాత సివిల్ సర్వీసులో చేరి 1968లో బస్తర్ జిల్లా కలక్టర్‌గా పనిచేశారు. ఆ కాలంలో ఆయన ఆఫీసులో ఉండకుండా మారుమూలలనున్న గిరిజన గ్రామాలకు తన ఆఫీసునే తీసుకొనిపోయి ప్రజల సమస్యల పరిష్కారానికి పూనుకొనేవారు. ఆ కాలంలోనే గిరిజనుల సమస్యలను లోతుగా అధ్యయనం చేసారు. భారత రాజ్యాంగం సమానత్వం, సాంఘిక ప్రజాస్వామ్యం కోసం అన్న అంశాలను పొందుపరచిందని కానీ అవి అమలులోకి రావడం లేదని వాటిని అమలులోకి తెచ్చేందుకే ఐ ఏ ఎస్ ఆఫీసర్లు పాటుపడాలని ఆయన, ఎస్.ఆర్. శంకరన్ వంటి వారు బలంగా నమ్మారు. దానికోసం చిత్తశుద్ధితో కృషిచేసారు.

గాంధేయవాది అయిన డాక్టరు శర్మగారు ఖద్దరు పంచె, కుర్తా ధరించి చాలా నిరాడంబరంగా, ఎటువంటి గర్వం, దర్పం లేకుండా సామాన్య ప్రజలతో మమేకం అయ్యేవారు. గిరిజన ప్రజలకు నిజమైన ప్రజాస్వామ్యం 1. వారి స్వయంపాలనలోనూ, 2. ఆదివాసీ ప్రాంతాల సహజ వనరులపై ఆదివాసీ సమాజానికి ఉండే సామూహిక యాజమాన్యంలోనూ ఉందన్న వాస్తవాన్ని ఆయన ఒకపక్క చట్టాల రూపకల్పనలో పాల్గొంటూనే మరోపక్క ప్రతి ఆదివాసీ గూడేనికి చేరవేసేందుకు గడప గడపకు తిరిగారు. డాక్టర్ శర్మగారి కృషి ఫలితమే భూరియా కమీషన్. దానిలో భాగంగా షెడ్యూలు ప్రాంతాల పంచాయితీరాజ్ విస్తరణ చట్టం (పిసా చట్టం) ఉనికి లోకి వచ్చింది. ఈ చట్టంలోని ముఖ్యాంశాలను కాగితాల మీద కాక ప్రజల నాలుకల మీద ఉండాలనే ఆయన కోరిక అనుసరించి కొండ మొదలు, మంటూరు, తెల్లవరం, వెంకటరెడ్డి గూడెం తదితర ప్రాంతాలలో రాళ్ళ మీద చెక్కించి శర్మగారిచే ఆవిష్కరించడం జరిగింది.

డాక్టర్ శర్మగారు భారత్ జన ఆందోళన్‌ను ఏర్పరచి దాని తరపున ఆదివాసులు, రైతుల సమస్యలపై నిర్విరామంగా కృషిచేసారు. అనేక పుస్తకాలు రచించారు. 1996లో అప్పటి ప్రభుత్వం 1/70 చట్టాన్ని బహిరంగంగా రద్దు చేయాలని చూసినపుడు రాజమండ్రిలో డాక్టర్ శర్మగారితో జరిగిన రాష్ట్ర సదస్సు ద్వారా అందిన హెచ్చరిక ప్రభుత్వాన్ని వెనుక్కతగ్గేలా చేసింది. అదే విధంగా చింతపల్లి బాక్సైట్ తవ్వకాలకు నిరసనగా విశాఖపట్నంలో 2000 సంవత్సరంలో శర్మగారు పాల్గొన్న సభ అప్పటి ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేట్టు చేసింది. "మా'శిళ్ళో మారాజ్యం" ప్రచారంలో భాగంగాను, అంతకుముందు మన రంపచోడవరంలో అనే కార్యక్రమాలలో డాక్టర్ శర్మగారు పాల్గొన్నారు. 1997లో పశ్చిమగోదావరి మనుగోపాల గ్రామంలో కారం పార్వతిని భూస్వామి చంపినందుకు నిరసనగా జరిగిన సభలో డాక్టర్ శర్మగారు ముఖ్యవక్త. దేశం మొత్తంలో ఎక్కడ గిరిజనులు దాడికి గురైనా భూములలో నుంచి తొలగింపబడుతున్న డాక్టర్ శర్మగారి గొంతు అక్కడ వినబడేది. ఆయన కలం పత్రికలో నిప్పులు కక్కేది. నర్మద బచావ్ ఆందోళనలో పాల్గొన్నారు. ఇక్కడ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలబడ్డారు. ఫలితంగా సుప్రీంకోర్టు ఒక సాధికార కమిటీని ఏర్పరిచింది.

ఇంతటి విస్తృతమైన కృషి చేసిన డాక్టర్ శర్మగారు ఇప్పుడు లేరు. హక్కులనేవి కాగితాలకే పరిమితమౌతూ, అవి అమలు చేయనక్కరలేదన్న భావన ప్రభుత్వాధికారులలో బలపడుతున్న వేళలో మనం వున్నాము. ఇలాటి స్థితిలో శర్మగారిలాగా నిర్భయంగా, నిస్వార్థంగా ఆదివాసుల హక్కుల కోసం, వాటిని సంపూర్ణంగా అమలు చేయడం కోసం కదలటమే డాక్టర్ శర్మగారికి మనమిచ్చే నివాళి.

కరపత్రం,

**ఏజెన్సీ గిరిజన సంఘం & ఇల్లా రామిరెడ్డి**

# ఉరిశాల

నాది ఉరిశాల
నేను నిత్యం చస్తూనే ఉన్నాను
ఒక్కోసారి ముగ్గురిగా నలుగురిగా

నా మరమగ్గం (సాంచి)
ముందుకు పోదు
అలాగని వెనక్కి రాదు
నా మాదిరే
నడి సంద్రంలో నావలా

ఇప్పుడు నాది
చే(నే)త కాని నేత
నా శ్రమశక్తి
పేగు తెగేదాక
సాగుతూనే ఉంటుంది

రెండు నుండి నాలుగు
నాలుగు నుండి ఎనిమిది
సాంచిలకు ఇలా..

రేయింబవళ్లు
పన్నెండు గంటల
అవిశ్రాంత షిప్టు నాది

నా కాళ్ళు...
నాయకుల పాదయాత్ర కన్నా
ఎక్కువ మైళ్లే నడుస్తాయి

నా కళ్లు..
రెప్పల్ని బిగ్గట్టి
లక్ష పోగుల్ని
పరికిస్తూనే ఉంటాయి

నా చెవులు
టన్నుల శబ్ద కాలుష్యాన్ని
భరిస్తూనే ఉంటాయి

నా ముక్కు నోరు
దుమ్మూ ధూళితోపాటు
నూలు పంబను
పీలుస్తూనే ఉంటాయి

నాకు సంబంధించి
అన్నీ పెరుగుతూనే ఉంటాయి
వయసు... సంసారం
అప్పులు.. వడ్డీలు
ధరలు.. రోగాలు
ఒక్క నా కూలి తప్ప

పది రూపాయల బియ్యం
మార్కెట్‌లో ముప్పై అవుద్ది
నా పది పైసల కూలి
తరాలుగా మారదు

కరెంటు పోతే
నాకు పగటి చీకటి
పని కోత చీకటి

పర్శీగుట్ట శవాలుపై
రాబందులు వాలినట్టు
ఇప్పుడు నాపై
మైక్రో ఫైనాన్స్ సంస్థలు

అభిమానం గ్యారెంటీగా
పీక్కు తింటాయి
వడ్డీలు వడ్డీలుగా

ఇప్పుడు నా ముందు
రెండే దారులు
పస్తులతో ఆకలి చావా..?
అప్పులతో ఆత్మహత్యా..?
బ్రతుకు దారి
బంద్ అయింది

నా చావుల్లో
చెల్లేవి చెల్లనివి
ముష్టి పరిహార కాటాలో

ఓట్ల వేటలోని పాలకులకు
ఎన్నిసార్లు చచ్చినా
నేనర్థం కాను..

ఏం చేస్తాం
ఎవరి చావు వాళ్లు
చస్తారు ...!!

అయితేనేం
నేతల పరామర్శల
మొసలి కన్నీరుని
చిత్తశుద్ధిలేని బూటకాన్ని
నలుగురిలో నగ్నంగా నిలబెట్టి
చావు చావుకి చూపుతున్నా..
జనస్వామ్యపు జాగృతికి
ప్రాణవాయువునవుతున్నా..

(-2008, సిరిసిల్ల నేతన్నల చావుల పరంపరలో)

**- కె. శాంతారావు**